

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి : 5 సంచిక : 365 గురువారం 21-11-2024 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 4 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢీల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్









# అధిపత్య ఆరాటం ఉరుకులాటకు.. ఉబలాటం



- రాజకీయ ఆధిపత్య వర్గపోరు దేనికోసం.
- పగలు, పంతాలు మాని ప్రజలకు మేలు జరిగేలా చూడండి.
- ప్రభుత్వం పాలించాలి ప్రతిపక్షాలు ప్రశ్నించాలి రెండూ అద్దుతప్పితే ప్రజలకే నష్టం..
- రాష్ట్ర రాజకీయాలకు వణుకు పుట్టిస్తున్న వర్గపోరు.
- సొంత ప్రజలకు మేలు చేయడంమాని ప్రాంతాల విద్వేషాలు రెచ్చగొడుతున్నారు.
- ప్రాణం ఖరీదుకు విలువ లేని రాజకీయాలను చూస్తున్నాం..
- రాష్ట్ర రాజకీయాలను శాసిస్తున్న ఆధిపత్య పోరు.
- ప్రజాసేవకు ప్రియమైన నాయకులెవరు.. పగస్తులెవరు.
- రాజకీయ హుందాతనం తగ్గిపోతుంది ఉబలాటం ఉరకలేస్తుంది.
- నేను నాది అనే అహం వీడి ప్రజలకు సేవ చేయండి.
- రాజకీయ నాయకులు ప్రజలకు మేలు చేస్తేనే విలువుంటుంది : డాక్టర్ బరిగెల శివ.

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

అంతరించిపోతున్న రాజకీయ విలువలకు నాయకుల వర్గపోరు తోడౌతూ ప్రజాసేవ కుంటుపడుతుందని డాక్టర్ బరిగెల శివ అభిప్రాయపడ్డారు. అశాశ్వతమైన రాజకీయ పదవుల కోసం ఉబలాటంతో ఉరకలేస్తున్న నాయకులు రాజకీయాలను శాసించాలని పట్టుదలతో ప్రజాస్వామ్య విలువలకు అడ్డుపడుతూ రాజకీయ అభివృద్ధిని శాసించే విధంగా ప్రయత్నాలు చేస్తుండడం తీవ్రంగా విమర్శనాత్మకమైనదన్నారు. పంతాలు వీడి ప్రజలకు మేలు చేయకపోతే రాజకీయ సన్యాసం మేలని అభివర్ణించారు. రాజకీయాల్లో హుందాగా వ్యవహరించాల్సిన నాయకులు పట్టింపులతో పంతాలతో కుస్తీలకు దిగడం ప్రజాసేవ మేలుకు పూర్తిగా విరుద్ధమన్నారు. ఏ పార్టీ నాయకులైన రాజకీయ శక్తులుగా ఎదిగిన సందర్భంలో రాజకీయ హుందాతనాన్ని వ్యవహరించాలని సూచించారు. ప్రజా జీవితంలో రాజకీయ జీవితంలో పార్టీలకతీతంగా ప్రజలకు మేలు జరగాలి గాని రాగద్వేషాలకు, విద్వేషాలకు స్థానం ఉండదన్నారు. ప్రభుత్వం పాలిస్తుంటే ప్రతిపక్షం ప్రశ్నించాలన్నారు. ప్రభుత్వ విధి విధానాల్లో భిన్నమైన మార్పులు సంభవించి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న సందర్భంలో ప్రతిపక్షాలు సూటిగా నేరుగా ప్రశ్నించే హక్కు కలిగి ఉంటాయన్నారు. ప్రజా సంక్షేమ పథకాల అమలులో అవినీతి సంభవించిన ఏ రీతిగానైనా ఉద్యమాలు చేసుకునే హక్కు ప్రతిపక్ష నాయకులకు ఉంటాయన్నారు. అన్నిటిని మించి ప్రభుత్వ అవినీతిని ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నించే క్రమంలో ప్రతిపక్షాలు ప్రజాపక్షాలు ప్రజా సంఘాలు ప్రభుత్వ నాయకులు హుందాగా వ్యవహరించాలని సూచించారు. లేనిపోని అబండాలు సిద్ధపరచుకొని సూటి పోటీ ఉద్యమాలకు తెరలేపుతుండడం అవివేకమన్నారు. ప్రభుత్వ నాయకులు ప్రతిపక్షాలను గౌరవించుకోవాలి గాని రాళ్లతో దాడులు చేస్తాం అడ్డుకుంటాం తరిమికొడతాం అనడం సరైనది కాదన్నారు. అదే తరహాలో ప్రతిపక్షాలు ప్రజల మధ్య రాగద్వేషాలను రేపుతూ ప్రభుత్వం పైకి ఉసిగొల్పడం మానుకోవాలని సూచించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న అధికార దాహం ఎవరికి అంతుచిక్కని రహస్య కుట్రల రాజకీయాలను కొనసాగిస్తుందని దానిని ఆదిలోనే అంతం చేయకుంటే రానున్న కాలం కరుడుగట్టిన గడ్డు పరిస్థితిలను ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు ప్రత్యేకమైనవిగా నిలిచిపోగలవని అభివర్ణించారు. ప్రభుత్వ.. 4లో..



## గ్రూప్-1 పిటిషన్లపై విచారణ నవంబర్ 26కు వాయిదా

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

గ్రూప్-1 నోటిఫికేషన్‌పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు బుధవారం విచారించింది. విచారణ అనంతరం తదుపరి విచారణను నవంబర్ 26వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జీవో-29, ట్రాన్స్‌జెండర్ రిజర్వేషన్లు, లోకల్, నాన్ లోకల్ అంశాలపై దాఖలైన పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. కోర్టు తీర్పు వెలువడే వరకు గ్రూప్-1 ఫలితాలు విడుదల చేయొద్దని పిటిషన్ల తరపు అడ్వకేట్స్ డివిజన్ బెంచ్‌ను కోరారు. ఇందుకు జడ్జిలు అంగీకరించారు. అయితే అన్ని కేసులు కలిపి వింటామని జడ్జిలు చెప్పారు. అన్ని పిటిషన్లను అదే వారంలో కంప్లీట్ చేద్దామని జడ్జిలు చెప్పినట్లు సమాచారం. ఈ పిటిషన్లపై కౌంటర్‌లకు ప్రభుత్వ తరపు అడ్వకేట్లు సిద్ధంగా ఉండాలని జడ్జిలు చెప్పారు. వాదనలకు పిటిషనర్ల తరపు అడ్వకేట్ సుధీర్‌కు కూడా అవకాశం ఇస్తామని జడ్జిలు వెల్లడించారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాపై సీఎం రేవంత్ వరాలజల్లు



**రాజన్న సిరిసిల్ల, జై భీమ్ న్యూస్ :**

రాజన్న సిరిసిల్ల జిల్లాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. జిల్లాలో పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, భూమి పూజలు చేయనున్నారు. ప్రజాపాలన తొలి ఏడాదిలోనే మొత్తం రూ.694.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టారు సీఎం. రూ. 76 కోట్లతో చేపట్టే శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి పనులకు ధర్మగుండం వద్ద శంఖుస్థాపన చేయనున్నారు. రూ.35.25 కోట్లతో చేపట్టే అన్నదానం సత్రం నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు. రూ. 45 కోట్లతో చేపట్టే మూల వాగు బ్రిడ్జి నుంచి దేవస్థానం వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన.. 2లో..

## విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

నారాయణపేట జిల్లాలోని మాగనూరు హైస్కూల్లో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థినీ విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవాలని, కారణాలేమిటో దర్యాప్తు చేసి బాధ్యులెవరో నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ను సీఎం ఆదేశించారు.

## వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం

**మహబూబ్‌నగర్, జై భీమ్ న్యూస్ :**

వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్ప ప్రజలకు, మహిళలకు పనికొచ్చే ఒక మాట కూడా సీఎం రేవంత్ రెడ్డి చెప్పలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కలుపు మొక్క కాదు కల్పవృక్షం అని స్పష్టం చేశారు. కురుమూర్తి దైవదర్శనం అనంతరం మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులను తొక్కుకుంటా అడ్డదారుల ముఖ్యమంత్రి అయ్యావు. గెలిచిన తర్వాత పేదలను రైతులను తొక్కుకుంటూ అధికారం అనుభవిస్తున్నావు. రేవంత్ రెడ్డి మాటల్లో శబ్దం ఎక్కువ విషయం తక్కువ. రేవంత్ రెడ్డి నిన్న వరంగల్ ప్రసంగంలో 50 సార్లు కేసీఆర్ పేరు జపం చేశాడు. ప్రజలు కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారు. ఓటమి భయం మొదలై కేసీఆర్‌పై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్‌కు రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్న వ్యత్యాసం ఉంది. ఈ రాష్ట్రానికి నువ్వు ముఖ్యమంత్రి అయ్యావు అంటే అది కేసీఆర్ పెట్టిన భిక్షనే. కేసీఆర్ ఆదేశిస్తే మూడుసార్లు రాజీనామా చేశాను. పంద్రాగస్టు లోపల పూర్తి రుణమాఫీ నువ్వు చేసుంటే రైతుల కోసం నేను రాజీనామా చేసేవాడిని. నిన్న వరంగల్ సభలో



ఏదైనా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తారేమో అని ఆశపడ్డాను. పూర్తి రుణమాఫీ చేస్తానని చెప్తాడేమో అనుకున్నాము కానీ చెప్పలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. మహబూబ్ నగర్ బిడ్డనని చెప్పుకుంటూ మహబూబ్ నగర్ పేరును చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. మాటతప్పి పాలమూరు పేరు చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి అబద్ధాల నోటికి మొక్కాలి. అబద్ధాలు ఆడడమే రేవంత్ రెడ్డి డిఎన్ఏ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరు ఏమీ కోల్పోలేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. రైతుబంధు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, బతుకమ్మ చీరలు, దళిత బంధును ప్రజలు కోల్పోయారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## ఫుడ్ పాయిజన్.. విద్యార్థులకు అస్వస్థత

**మహబూబ్‌నగర్, జై భీమ్ న్యూస్ :**



రాష్ట్రంలోని విద్యాల యాల్లో మరోసారి ఫుడ్‌పాయిజన్ ఘటన వెలుగులోకి వచ్చింది. నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తుండగా ఒక్కసారిగా వాంతులు చేసుకున్నారు. ఇది గమనించిన పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వెంటనే విద్యార్థులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. అక్కడ సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడంతో ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం9 మంది విద్యార్థులను మక్తల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మరో 9 మందిని మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఫుడ్‌పాయిజన్‌కు గురైన ఘటనలో 8 మంది విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉంది. మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో 450 మంది విద్యార్థులు చదువుతున్నారు. మధ్యాహ్న భోజనంలో.. 2లో..

# కేటీఆర్‌కు భయపడ్డ రేవంత్ రెడ్డి

- మహబూబాబాద్ మహా ధర్నాకి అనుమతి ఇవ్వని రేవంత్ ప్రభుత్వం
- భయపడ్డావా చిట్టి నాయుడు అంటూ కేటీఆర్ విసుర్లు
- సిఎం సొంత నియోజకవర్గంలో గిరిజనులు రైతులపై జరిగిన దాడిని ఎండగడుతున్న కేటీఆర్
- జాతీయ కమిషన్ల ముందుకు రేవంత్ ఆకృత్యాలు
- ఢిల్లీలో ప్రెస్ మీట్ పెట్టి మరీ రాహుల్ గాంధీని వాయించిన కేటీఆర్
- రేవంత్ అరాచకాలపైన ఎలా స్పందించాలో తెలియక అయోమయంలో అధిష్టానం
- రేవంత్ చేస్తున్న గిరిజన రైతు వ్యతిరేక భూసేకరణ పై అధిష్టానం అక్షింతలు
- జాతీయస్థాయితోపాటు రాష్ట్రస్థాయిలోనూ రేవంత్‌ను ఎండగట్టేందుకు కేటీఆర్ ధర్నా కార్యక్రమం
- రాష్ట్రంలో తన పరువు మరింత పోతుందన్న భయం లో రేవంత్
- అందుకే మహబూబాబాద్ మహా ధర్నాకి అనుమతి ఇవ్వని ప్రభుత్వం



**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**
ముఖ్యమంత్రి తన సొంత నియోజకవర్గం కొడంగల్ లో గిరిజనుల పై, రైతన్నలపైన చేసిన అరాచకాలను బయటపెడుతున్న భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బయపడు తున్నారు. 9 నెలలుగా తమ భూములు గుంజుకోవద్దు అంటూ అన్ని రకాలుగా ప్రభుత్వానికి విన్నవించిన గిరిజనులు కలెక్టర్ ను అడ్డుకున్నారు. మొదట కలెక్టర్ పైన దాడి అంటూ ప్రభుత్వం నాటకాలు ఆడి కేటీఆర్‌ని కుట్రలో ఇరికించే ప్రయత్నం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసింది. ఆ తర్వాత స్వయంగా కలెక్టరే తనపైన దాడి జరగలేదంటూ చెప్పడంతో స్థానిక మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిని అరెస్టు చేసి జైలుకు పంపింది. అయితే తన అల్లుడి ఫార్మా కంపెనీ కోసం భూమిని సేకరిస్తుంటే తమ భూమి తమకే కావాలని తిరగబడ్డ గిరిజనుల పైన అడ్డగోలు కేసులు పెట్టి వారందరినీ జైలలో బంధించింది రేవంత్ ప్రభుత్వం. అర్ధరాత్రి వేళ తండాలలోకి చొరబడి ఆడబిడ్డల పైన పోలీసులు చేసిన అకృత్యాలను అక్రమ కేసులను గిరిజనులపై జరిగిన హింసను కేటీఆర్ మొదటి రోజు నుంచి తీవ్రంగా వ్యతిరేకించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి తన అల్లుడి కంపెనీ కోసం చేస్తున్న ఈ అరాచకాన్ని ఎండగట్టిన కేటీఆర్ వెంటనే ఢిల్లీకి వెళ్లి అక్కడ జాతీయస్థాయి మీడియా ముందు రేవంత్ రెడ్డి అరాచకాన్ని ఎండగట్టారు. ఢిల్లీ కాన్స్టిట్యూషన్ క్లబ్ లో కేటీఆర్ ఆధారాలతో సహా నిర్వహించిన మీడియా సమావేశానికి అద్భుతమైన స్పందన వచ్చింది. పదుల సంఖ్యలో జాతీయ చానళ్లు జాతీయ దినపత్రికలు రాష్ట్రంలోని ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లో జరుగుతున్న భూ సేకరణ తతంగాన్ని, కుట్రలను గిరిజనులపై జరిగిన ఆకృత్యాలను విస్తృతంగా ప్రసారం చేయడంతో పాటు ప్రచురించాయి. దేశవ్యాప్తంగా దళితులు గిరిజనుల గురించి పదేపదే మాట్లాడే రాహుల్ గాంధీ,రాజ్యాంగం ప్రతులను పట్టుకొని నీతులు వల్లె వేసే రాహుల్ గాంధీ తెలంగాణలో జరుగుతున్న గిరిజన వ్యతిరేక అకృత్యాలను ఎందుకు పట్టించుకోవడంలేదని, కనీసం ఎందుకు మాట్లాడడం లేదని కేటీఆర్ ప్రశ్నించిన తీరు అందరిని ఆకట్టుకుంది. మహారాష్ట్ర ఎన్నికలకు రెండు రోజుల ముందు జరిగిన ఈ హఠాత్ పరిణామంతో కాంగ్రెస్ జాతీయస్థాయిలో ఇబ్బందికి గురి అయింది. దీంతో రేవంత్ రెడ్డికి అధిష్టానం నుంచి అక్షింతలు పడ్డాయని కాంగ్రెస్లోని కొన్ని వర్గాలు బహిరంగంగానే మాట్లాడుకుంటున్నాయి. రేవంత్ రెడ్డి చేస్తున్న కార్యక్రమాల వలన ప్రతిసారి రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి అంటూ కేటీఆర్ చేస్తున్న విమర్శలు జాతీయస్థాయిలో అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నాయి, ఆలోచింపజేస్తుండడంతో రేవంత్ రెడ్డి పరిస్థితి కూడితిలో పడ్డా ఎలుకల మా రింది. రేవంత్ రెడ్డి తన సొంత నియోజ కవర్గ కొడంగల్ లో భూముల సేకరణ పేరిట చేస్తున్న అడ్డగోలు వ్యవహారాన్ని కేటీఆర్ అడ్డుకోవడంతో, దేశం ముం దుకు తేవడంతో ఆయనను లక్ష్యంగా చేసుకొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముం దుకు పోతుంది. నిన్న,ఈ రోజు వరంగల్,వేములవాడ లో జరిగిన ప్రభుత్వ విజయోత్సవ సభలో కెసిఆర్ రావాలి, తనతో చర్చకు సిద్ధం కావాలని పదేపదే సవాళ్లు విసురుతూ కేటీఆర్ పైన అడ్డగోలు విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి,తాను కొడంగల్ లో చేసిన అరాచకాల పైన నిరసనగా బిఆర్ఎస్ ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. రేపు మహబూబాబాద్ లో జరగవలసిన మహాధర్నా కార్యక్రమాన్ని పోలీసులు అనుమతి ఇవ్వకుండా ఆదేశాలు ఇచ్చారు. గిరిజనులపై జరిగిన దాడులకు నిరసనగా రైతన్నలకు అండగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని కేటీఆర్ ఇప్పటికే హెచ్చరించారు. రెండు రోజులుగా జాతీయ మీడియాలో కేటీఆర్ చేసిన ప్రయత్నాలతో తన పరువు పోయిందని భావించిన రేవంత్ రెడ్డి,ఇప్పుడు రాష్ట్రంలో మరింత పలుచన కావడం ఇష్టం లేకనే కేటీఆర్ సభలకు మహాధర్నా కార్యక్రమాలకు అడ్డు తగులుతున్నారని ప్రజలు భావిస్తున్నారు. ఒకవైపు తాను మాత్రం బహిరంగ సభలో పేరుతో ప్రతిపక్షాల పైన విమర్శలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ ప్రభుత్వం,అదే ప్రతిపక్షాలు తనకు సమాధానం ఇచ్చేలా ప్రజలతో కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుంటే ఓర్వలేక పోతుంది. అందుకే వేలాదిమంది గిరిజనులు రైతన్నలతో జరిగే మహబూబాబాద్ మహా ధర్నా కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డుకుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహాధర్నా కార్యక్రమానికి అనుమతి ఇవ్వకపోవడంతో కేటీఆర్ రేవంత్ రెడ్డికి సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా చురకలు అంటించారు. మాటకొకసారి కెసిఆర్ రావాలి అంటూ రంకెలు వేస్తున్న రేవంత్ రెడ్డి, కేటీఆర్ సభకు వెళతారు అంటే ఎందుకు భయపడుతున్నావు చిట్టి నాయుడు అంటూ పోస్ట్ చేశారు. రెండు మూడు నెలల కింద కేటీఆర్ అంటే లెక్కలో లేనట్లే మాట్లాడిన రేవంత్ రెడ్డి, ప్రతిసారి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేసేవారు. అయితే కేటీఆర్ రేవంత్ రెడ్డి పైన విరుచుకుపడుతున్న తీరు ఆయనను ఎక్కడికక్కడ ఎండగడుతున్న విధానం వలన,రేవంత్ రెడ్డి ప్రస్తుతం కేటీఆర్ ని లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేయాల్సిన పరిస్థితిలోకి నెట్టివేయబడ్డారు. దాంతో కేటీఆర్ దాడిని తట్టుకోలేక, ఆయనను బయటకి వెళ్లకుండా కట్టడి చేసే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో కేటీఆర్ ప్రజలతో మమేకమైతూనే,వారి సమస్యలను ఎప్పటికప్పుడు లేవనెత్తుతూ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుండెల్లోనూ నిద్రపోతున్నారని ప్రజలు భావిస్తున్నారు.

# ఎమ్మెల్యే గాంధీపై చేసిన వాక్యాలు సరికాదు



**కూకట్ పల్లి, (జై భీమ్ న్యూస్)**
శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పై బిఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజ్ చేసిన వాక్యాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిరుమర్తి రాజు తీవ్రంగా ఖండించారు గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన ఘనత మీది మీ పార్టీది మీరు మీ నాయకులు నోటికీ వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మా ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగాలు ఇచ్చాం. ప్రజలకు అందుబాటులో ఉన్నాం మీ కేసీఆర్ ఫామ్ హౌస్ కి మాత్రమే పరిమితమయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు మమ్మల్ని మా పార్టీని ఆదరించి అధికారం ఇచ్చారు మేము వారికోసం మాత్రమే పని చేస్తామని అన్నారు మీరు అధికారం పోయిందని అహంకారంతో అక్కచెతో నోటికొచ్చినట్లు మతి ప్రేమించి మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. త్వరలో మీరు గత పది సంవత్సరాలు మీరు చేసిన పాపాలు కబ్జాలు అవన్నీ బయటికి తీసే రోజు దగ్గరలో ఉన్నాయి. నిత్యం ప్రజల్లో ఉంటున్నటువంటి మా ముఖ్యమంత్రి మా నాయకుడు రేవంత్ రెడ్డి పై గాని మా శేర్లింగంపల్లి శాసనసభ్యులు ఎమ్మెల్యే,పిఎసి చైర్మన్ ప్రజానాయకుడు అరికెపూడి గాంధీ గారిపై ఇలాంటి మాటలు ఇంకొకసారి మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. మా ప్రజాపాలన ప్రభుత్వాన్ని చూసి తట్టుకోలేక ఏం మాట్లాడుతురో మీకే అర్థం కావట్లేదు. చౌకబారిని మాటలు మాట్లాడితే ఊరుకోమని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, నోరు అదుపులో పెట్టుకోవాలని సందర్భంగా అన్నారు.

# బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఉపకులపతి ప్రతాప్ రెడ్డి




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**
కాకతీయ విశ్వవిద్యాలయం సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగం అధ్వర్యంలో ఈ నెల 28, 29 తేదీలలో నిర్వహించనున్న రెండు రోజుల జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ ను సదస్సు సంచాలకులు, విభాగధిపతి ఆచార్య తవుటం శ్రీనివాస్, వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పెరటి మల్లారెడ్డితో కలిసి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాప్ రెడ్డి ఆవిష్కరించారు. గ్లోబలైజేషన్, డెవలప్మెంట్ అండ్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ : మ్యాపింగ్ ది ట్రాజెక్టరీస్ ఆఫ్ సోషల్ ఇన్స్టిట్యూషన్స్ అండ్ ప్రాసెస్సెస్ ఇన్ కాంటెంపరరీ ఇండియా అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించడం అభినందనీయమని ఉపకులపతి ప్రతాప్ రెడ్డి సదస్సు నిర్వాహకులను కొనియాడారు. సోషియాలజీ సోషల్ వర్క్ విభాగం కాకతీయ విశ్వవిద్యాలయ క్యాంపస్ కు వచ్చిన తరువాత మంచి అంశంపై సెమినార్ నిర్వహించబోతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. సదస్సుకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి పలు విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించనున్నారు. 100కు పైగా పరిశోధన పత్రాలు అందాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకుట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మామిడాల ఇస్తారి, విభాగ అధ్యాపకులు డాక్టర్ మారోజు స్వర్ణలత, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్ల రమేష్,అధ్యాపకులు డాక్టర్ కె సుభాష్, డాక్టర్ యస్ సాహితి,పూర్వ పరిశోధకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, డాక్టర్ సంగెం శ్రీనివాస్, డాక్టర్ కె శ్రవణ్ కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### రాజన్న సిరిసిల్ల జిల్లాపై

# సీఎం రేవంత్ వరాలజల్లు

మొదటిపేజీ తరువాయి
చేయనున్నారు. రూ. 166 కోట్లతో చేపట్టే వైద్య కళాశాల, హాస్టల్ బ్లాక్ నిర్మాణ పనులకు సీఎం భూమి పూజ చేస్తారు. రూ.50 కోట్లతో నూలు డిపో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. రూ. 52 కోట్లతో కొనరావుపేట మండలంలో చేపట్టే హై లెవెల్ బ్రిడ్జి పనులు, రూ. 3 కోట్లతో నిర్మించే డ్రైన్ పను లకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ. 235 కోట్లతో 4696 మిడ్ మానేరు రిజర్వాయర్ నిర్వాసితులకు నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల పనులకు భూమి పూజ చేస్తారు.మేడిపల్లి మండలంలో జూనియర్ కళాశాల రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రానికి శంకుస్థాపన చేయనున్నారు. సిరిసిల్ల లో రూ. 26 కోట్లతో నిర్మించిన ఎస్పీ కార్యాలయ భవనం, వేములవాడలో రూ. కోటి 45 లక్షలతో నిర్మించిన జిల్లా గ్రంధాలయ భవనం, రూ. 4 కోట్ల 80 లక్షలతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారుర. గల్ఫ్ దేశాలలో మరణించిన 17 కుటుంబాలకు 85 లక్షల పరిహారం పంపిణీ చేయనున్నారు. 631 శివశక్తి మహిళా సంఘాలకు రూ.102 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును సీఎం రేవంత్ పంపిణీ చేయనున్నారు. కాగా.. ఉదయం వేములవాడ రాజన్న ఆలయానికి చేరుకున్న సీఎం రేవంత్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆపై శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆపై ముఖ్యమంత్రి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. రాజన్న ఆలయంలో దర్శనానంతరం సీఎం రేవంత్ ప్రజా విజయోత్సవం సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్, శ్రీధర్ బాబు, దామోదర రాజానర్సింహా, పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారు.

### ఫుడ్ పాయిజన్..

# విద్యార్థులకు అస్వస్థత

మొదటిపేజీ తరువాయి
భాగంగా బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు విద్యార్థులకు అన్నం, సాంబారుతో పాటు గుడ్డును వడ్డించారు. అయితే నాసిరకం గుడ్లు, నిత్యవసర వస్తువులతో చేసిన వంటలు తినడం వల్లే విద్యార్థులు తీవ్ర వాంతులతో స్పృహ తప్పిపడిపోయారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. చాలా రోజులుగా పాఠశాలలో విద్యార్థులకు నాణ్యత లేని భోజనాన్ని వడ్డిస్తున్నారని తెలిపారు.కాగా.. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాగనూరు ప్రభుత్వ దవాఖానాకు వెళ్లి విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన వైద్య చికిత్సలను అందించాలని సూచించారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిని ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని మాగనూరు ఎస్పైను ఎమ్మెల్యే ఆదేశించారు.

### జనాభా దామాషా ప్రకారం బీసీ

# రిజర్వేషన్లు పెంచాల్సిందే



- డికేటెడ్ కమిషన్‌కు బీసీ నేతల విన్నపం

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర కుల గణన ఆధారంగా జనాభా దామాషా ప్రకారం బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. హైదరాబాదులోని మాసబ్ ట్యాంక్ లో డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావు గారికి బీసీ సంక్షేమ సంఘం తరఫున వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయని, కానీ స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు బీసీలకు మాత్రం జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు జరగడం లేదన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న కులగనన పూర్తి అయిన వెంటనే బీసీ కులాల లెక్కలు తేలిన తర్వాత బీసీ కులాల లెక్కలను ప్రామాణికంగా తీసుకొని బిసీ రిజర్వేషన్లు పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డెడికేటెడ్ కమిషన్ కలిసిన వారిలో బీసీ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు రావులకోల్ నరేష్ ప్రజాపతి, రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్, మాదేశి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### సాంకేతిక ఉద్యోగులు

# ఎన్నికల నిర్వహించాలి

- రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డికి వినతి పత్రం అందించిన సంఘం బాధ్యులు

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**



కాకతీయ విశ్వవిద్యాలయం సాంకేతిక ఉద్యోగుల సంఘం బుధవారం రిజిస్ట్రార్ ను కలిసి రాబోయే మూడు సంవత్సరాలకు ఎన్నికలు నిర్వహించాలని వినతి పత్రాన్ని సమర్పించడం జరిగినది. ఈ నెల చివరి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. రిజిస్ట్రార్ ని కలిసి వినతి పత్రం సమర్పించిన వారిలో డాక్టర్ పుల్లా శ్రీనివాస్, వాలే నందయ్య,ప్రేంసాగర్, నలుబోల రాము,వై బాబు,ఉన్నారు

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# కేసీఆర్, కేటీఆర్, దయాకర్ రావు అంత బ్రోకర్లు



**పాలకుర్తి(జై భీమ్ న్యూస్)**

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టూరిజం శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావుతో కలిసి పాత్రికేయుల సమావేశంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ప్రజలు బండకేసి కొట్టిన బుద్ధి రాలే ఎర్రబెల్లి.. కెసిఆర్ చేసిన పాపాలని ఒక్కొక్కటిగా కడిగేస్తున్నాం.. తుపాకి రాముని తలపించేది కేసీఆర్.. గంజాయి మొక్క ఎవరు ప్రజలు 2023 ఎన్నికల్లో గుర్తించారు.. మీ తీరు మాంకపోతే ప్రజలు మరలా బుద్ధి చెప్తారు.. ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. సోనియా రాహుల్ గాంధీ గారి ఆశీస్సులతోనే ప్రియతమ నాయకులు రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు,మంత్రివర్గ విస్తరణ పై మాట్లాడే అర్హత ఎర్రబెల్లి దయాకర్ రావు మీకు లేదు,తెలంగాణ కోసం పోరాడని ఉద్యమ ద్రోహులే మీ మంత్రివర్గంలో పనిచేశారు.. కానీ మా ప్రభుత్వం లో అన్ని సామాజిక వర్గాలకు రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వంలో మంత్రివర్గంలో ప్రాధాన్యతనిచ్చింది.. కేసీఆర్ కేటీఆర్ దయాకర్ రావు అంత బ్రోకర్లు ప్రపంచంలో ఎవరు లేరు,15 ఏళ్లుగా ప్రజలను పిల్చుకుతున్న రాక్షసుడిని ఒక్కసారి పాలకుర్తి ప్రజలే పాతర వేశారు,ఎప్పుడు వచ్చావు అన్నది ముఖ్యం కాదు బుల్లెట్ దిగిందా లేదా అన్నదే ముఖ్యం,ఏడుసార్లు గెలిచిన నీకు కేసీఆర్ కాళ్ళు పట్టుకుంటుంటేనే మంత్రి పదవి ఇచ్చారు,కన్నతల్లి లాంటి తెలుగుదేశం పార్టీని నామరూపాలు లేకుండా కాలగర్భంలో కలిపిన చరిత్ర నిది..రేవంత్ రెడ్డి ఒక్కసారి గెలిచే సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆశిశులతో రాష్ట్రానికి అధిపతి అయ్యాడు.. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తిన జరుగుతున్న సమయంలో పాలకుర్తిలో సభ ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారులను పోలీసుల తో కొట్టించిన నీచ చరిత్ర నీది నువ్వా మాట్లాడేది ,తెలంగాణ సాధనలో ఉండి పోరాటం శూన్యం నీ సొంత లాభం కోసమే టిడిపి పార్టీని మోసం చేసి కెసిఆర్ కాళ్ళకాడ ఎమ్మెల్యేలను అంగడి పశువుల అమ్ముకున్న దిన చరిత్ర మీది. రాహుల్ గాంధీ గారిని, సోనియా గాంధీ గారిని, సీఎం రేవంత్ రెడ్డి గారిని, విమర్శించే స్థాయి నీకు లేదు తెలంగాణ సాధన ఉద్యమ సమయంలో కేసీఆర్‌ను విమర్శించిన ఎర్రబెల్లి ఇప్పుడు కేసీఆర్‌ను మెచ్చుకోవడం విడ్డూరంగా ఉంది.. అధికార దాహం కోసమే పాకులాట తెలంగాణ సాధన ఉద్యమంలో 1200 మందిని పొట్టన పెట్టుకున్న ఘనత కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావులది 10 ఏళ్లుగా కాలోజి కలాక్షత్రాన్ని ఎందుకు పూర్తి చేయలేదు..తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులను కించపరిచిన చరిత్ర ఎవరిదో తెలంగాణ ప్రజలకు తెలుసు, ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన వడ్డీలు చెల్లించుకుంటూ సంక్షేమాలకు ప్రాధాన్య ఇస్తున్నాం, శ్రీనిధి డబ్బులతో మహిళలను మోసం చేసిన చరిత్ర నీది కాదా మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రాధాన్యత నియమిస్తున్నాం, స్థానికేతడు మోసం చేస్తే పొలిమేరలు దాటేవరకు తరిమికొట్టాలి స్థానికుడు మోసం చేస్తే పొలోమీరలోనే బొంద పెట్టాలని ఆలోచన నినాదాన్ని ప్రజలు ఆచరించి మిమ్మల్ని బొంద పెట్టారు, బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిది చరిత్రను తెలుసుకొని మాట్లాడాలి తప్ప చరిత్రను మరచి మాట్లాడకూడదని ఎర్రబెల్లి మీద మండి పడ్డారు.. ఈ సమావేశంలో బ్లాక్ ఆదయక్షులు,వివిధ మండల అధ్యక్షులు,నియోజకవర్గ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు,యూత్ నాయకులు,తదితరులు, పాల్గొన్నారు..

# బీబీఎంపీ సహా 4 మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలను ప్రకటించండి



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

బెంగళూరు మహానగర పాలికే బీబీఎంపీ సహా మైసూరు, తుమకూరు, షిమోగా నాలుగు మున్సిపల్ కార్పొరేషన్ల పదవీకాలం ముగిసి కొన్నేళ్లు గడిచినా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నిర్వహణపై ఆసక్తి చూపకపోవడం శోచనీయం. తక్షణమే తన బాధ్యతను గుర్తించి మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆప్ రాష్ట్ర అధ్యక్షుడు డా. ముఖ్యమంత్రి చంద్రూ సిద్ధరామయ్యకు లేఖ రాశారు. స్థానిక పరిపాలనకు ప్రాధాన్యం ఇవ్వాలన్నది రాజ్యాంగం ఆకాంక్ష. కానీ కొన్నేళ్లుగా దీనికి అనుమతి ఇవ్వకపోవడంతో స్థానికంగా కేంద్రీకృతమైన అభివృద్ధి నమూనాను తారుమారు చేయడం శోచనీయం. స్థానిక సంస్థల ఎన్నికల ప్రాధాన్యతను గ్రహించిన సీఎం సిద్ధరామయ్య ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, మహానగరాల అభివృద్ధిని కాంక్షిస్తూ తక్షణమే నాలుగు కార్పొరేషన్లకు ఎన్నికలను ప్రకటించాలి. తమది రాజ్యాంగబద్ధ ప్రభుత్వమని నిరూపించాలని నాలుగు కార్పొరేషన్ల ప్రజల తరపున మా పార్టీ డిమాండ్ చేస్తోంది. ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా, జాప్యం చేయకుండా వీలైనంత త్వరగా ఎన్నికలు ప్రకటించాలని ముఖ్యమంత్రి చంద్రు కోరారు. బృహత్ బెంగళూరు మహానగర పాలికే పదవీ కాలం సెప్టెంబర్ 2020లో ముగిసింది. నాలుగేళ్లు గడిచినా బీజేపీ ప్రభుత్వం కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం కానీ ఎన్నికలపై ఆసక్తి చూపలేదు. ప్రతి విషయంపై అనవసర రాద్ధాంతం చేసే ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ నేతలు ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు. దీంతో పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలు ఎవరూ కార్పొరేటర్లు కార్పొరేషన్‌కు ఎన్నికలు నిర్వహించాలని కోరుకోవడం లేదని తెలుస్తోంది. ఎన్నికైన కౌన్సిలర్లు లేకుండా ఒక కార్పొరేషన్ 4 సంవత్సరాలు పూర్తి చేయడం చరిత్రలో ఇదే మొదటిసారి. మైసూరు, తుమకూరు, షిమోగా ఎన్నికల పర్వం ముగిసి ఏడాది దాటినా ఎన్నికల ప్రక్రియ వేగవంతం కాలేదు. సురక్షితమైన ప్రభుత్వం ఉన్నప్పటికీ, మూడు అసెంబ్లీ ఉప ఎన్నికలకు 1శాతం పోలింగ్ శాతంతో స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు కనిపించడం లేదు? అని ముఖ్యమంత్రి చంద్రు ప్రశ్నించారు. వార్డుల పునర్విభజన సాకుతో ఎన్నికలను ఇంకా ఎన్నాళ్లు వాయిదా వేస్తారు? ప్రజాప్రతినిధులు లేని పక్షంలో అభివృద్ధి పనులు కుంటుపడతాయని, ఈ-ప్రాపర్టీ, ఇంటి నిర్మాణ అనుమతి తదితర పనుల కోసం ప్రజలు తిరుగుతున్నారని గ్రహించలేదా? రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి అయిన మీకు స్థానిక పరిపాలన దెబ్బ తగిలితే రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుందని తెలియదా? ఇదంతా తెలిసి ఎవరి ఒత్తిడితో స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేస్తున్నారు? అని సిద్ధరామయ్య ఘాటుగా ప్రశ్నించారు. వార్డులు కేటాయింపు, రిజర్వేషన్ నోటిఫికేషన్ జారీ చేయకుంటే గత ఎన్నికల్లో నిర్ణయించిన వార్డుల కేటాయింపు, రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు ఆదేశించినా రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను ఎన్నికల పనులు నిర్వహించకుండా ఎవరు అడ్డుకున్నారు. నిర్దేశిత వ్యవధిలోగా? అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సమయంలో ఎన్నికల సంఘంపై నేరుగా ఆరోపణలు చేసే సీఎం సిద్ధరామయ్య.. స్థానిక ఎన్నికల విషయంలోనూ కేంద్రం అనుసరిస్తున్న విధానాన్నే అనుసరిస్తున్నారు. రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణకే ప్రథమ ప్రాధాన్యతనిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ముక్కున వేలేసుకోవడం ఎంత వరకు సబబు? ఇది రాజ్యాంగ వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య కాదా? అంటూ లేఖలో ఘాటుగా ప్రశ్నించారు.

# కాళోజీ కళాక్షేత్రంలో ఘనంగా కవి సమ్మేళనం




**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్**

కాళోజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం ఫౌండేషన్ కార్యదర్శి వి. ఆర్. విద్యార్థి అధ్యక్షతన కవి సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల కాలంగా వరంగల్ కవిలోకం ఎదురుచూస్తున్నటువంటి వేదిక కాళోజీ కళాక్షేత్రంను ప్రభుత్వం ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయమని, ఈ సందర్భంగా కాళోజీ ఫౌండేషన్ తరుపున ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కాళోజీ ఫౌండేషన్ సంయుక్త కార్యదర్శి పొట్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది' అంటూ జీవితమంతా సమాజం కోసం అంకితం చేసిన మహా వ్యక్తి, శక్తి కాళోజీ అని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ వరంగల్ కవిలోకం ఎదురుచూసిన కల ఆవిష్కృతమైందని కవులు, రచయితలు, కళాకారులు వరంగల్ ను గొప్ప సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రముఖ కవి బిల్ల మహేందర్ ఆహ్వానంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంకు అతిథులుగా ఆచార్య బన్న అయిలయ్య, అనిశెట్టి రజిత, ముహమ్మద్ సిరాజుద్దీన్, సీతాల రాఘవేందర్, డిపీఆర్ఓ భానుప్రకాశ్ లతో పాటు కవులు నెల్లుట్ల రమాదేవి, అంజనీదేవి, చింతల కమల, దేవులపల్లి వాణి, మాధారపు వాణిశ్రీ, అన్వర్ , తాడిచర్ల రవి, కుమార్ , పల్లేరు వీరస్వామి, కార్తీకరాజు, జితెందర్, మహ్మద్ గుల్షన్ , ఉమ, రమాదేవి, వందన, రాజమోహన్, వకులవాసు, హాజీనూరానీ, శంకర్ నారాయణ, అనిత, విద్యాదేవి, పెద్ది వెంకటయ్య, మస్నా వెంకటేశ్వర్లు, వి.రవికుమార్, వలబోజు రాంబ్రహ్మాచారి, బూర భిక్షపతి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సోషియాలజీ విభాగ అద్వర్యంలో జాతీయ సదస్సు




**కేయూ క్యాంపస్: (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగ అద్వర్యం నవంబర్ 28 - 29 తేదీలలో రెండు రోజుల జాతీయ సదస్సు "గ్లోబలైజేషన్, డెవలప్‌మెంట్ మరియు సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్: మ్యాపింగ్ ది ట్రాజెక్టోరీస్ ఆఫ్ సోషియల్ ఇన్‌స్టిట్యూట్స్ అండ్ ప్రోసెసెస్" విభాగం నార్ డైరెక్టర్ ఆచార్య టి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు, దీనికి సంబంధించిన గోడ పత్రికను వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి,డాక్టర్ ఇస్తారి, డాక్టర్ కె.అయిలయ్య, డాక్టర్ ఎం.స్వర్ణలత, డాక్టర్ పుల్లా రమేష్‌తో పాటు విభాగ ఒప్పంద అధ్యాపకులు పాల్గొన్నారు.

## చోరీ జరిగిన బ్యాంకును సందర్శించిన సీపీ





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఎస్.బి.ఐ బ్యాంక్ సీనిఫక్కి లో జరిగిన భారీ చోరీకి సంబంధించి దర్యాప్తులో భాగంగా చోరీ జరిగిన సంఘటన స్థలాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా చోరీ జరిగిన తీరుపై పోలీస్ కమిషనర్ డీసీపీలు రాజామహేంద్ర నాయక్, షేక్ సలీమా, రవీందర్, క్రైం ఏసీపీ భోజరాజు, ఏసీపీ నర్సయ్య, ఇతర పోలీస్ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

# పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయాలి




- విద్యారంగాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- కళ్లకు గంతలు కట్టుకొని ప్లకార్డు ప్రదర్శన, నిరసన
- ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి బాషకుని సంతోష్
- హనుమకొండ కేడిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు నిరసన

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు, కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి భాష బోయిన సంతోష్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు బక్కాయలను విడుదల చేస్తామని, విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి కేవలం 7% నిధులు విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తుందన్నారు. డిగ్రీ కళాశాల విద్యార్థులకి ఈ నెలలో సెమిస్టర్ పరీక్షలు ఉన్నప్పటికీ ప్రైవేటు డిగ్రీ కళాశాలలు నిరవధికసమ్మె చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు కష్టతరంగా మారుతుందని అన్నారు. వెంటనే ప్రభుత్వం ప్రవేట్ డిగ్రీ కళాశాలతో చర్చలు జరిపి బక్కాయలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కసర బోయిన రవితేజ, జిల్లా సమితి సభ్యులు సిపతి వినయ్, సంధ్య, ప్రవళిక, రూబియానా, రాము, రాజు, అనిల్, వినయ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంత్రులతో కలిసి వేములవాడ రాజన్నను దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

దక్షిణ కాశీగా ప్రఖ్యాతి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం చేరుకున్న సందర్భంగా అర్చకులు సీఎంని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాజన్న దర్శనానికి ముందు ఆలయ ఆవరణలో ధర్మగుండం వద్ద 76 కోట్లతో చేపట్టే ఆలయ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించి అభివృద్ధి ప్రణాళికలపై అధికారులకు పలు సూచనలు చేశారు. తర్వాత ఆలయంలో ధ్వజస్తంభం వద్ద సీఎం కోడె మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో శ్రీ లక్ష్మీ గణపతి స్వామి, రాజరాజేశ్వరి అమ్మ వారు వద్ద అర్చన, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అభిషేకం వంటి ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజల అనంతరం ముఖ్యమంత్రి, మంత్రి వర్యులకు ఆలయ పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. రాజన్న వారి దర్శనం సందర్భంగా సీఎంతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# వేములవాడలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ సభ



**రాజన్న సిరిసిల్ల జిల్లా , జై భీమ్ న్యూస్**

రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే, యువతకు ఉపాధి ఉద్యోగావకాశాలు లభించాలంటే పరిశ్రమలు స్థాపించాలి. అవసరమైన చోట భూ సేకరణ జరగాల్సిందే. అయితే, భూమి రైతుల ఆత్మగౌరవంతో ముడివడి ఉంటుంది. భూ సేకరణ చట్టం ప్రకారం తగిన పరిహారం ఇవ్వలేని పరిస్థితి ఉన్నందున, భూ సేకరణ చేసే ప్రాంతాల్లో భూముల విలువ మూడింతలు పెంచాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, కలెక్టర్లకు ఆదేశాలిచ్చాం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ గుడి చెరువు మైదానంలో ఏర్పాటు చేసిన 'ప్రజాపాలన %-% ప్రజా విజయోత్సవ' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి దాదాపు వెయ్యి కోట్ల రూపాయల విలువ చేసే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నేతన్నలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న యార్న్ డిపోను ఈ వేదిక నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. సీఎం సభను ఉద్దేశించి మాట్లాడుతూ భూ సేకరణలో భూములు కోల్పోయే రైతుల బాధలను ప్రజా ప్రభుత్వం అర్థం చేసుకోగలదు. శాశ్వత అభివృద్ధి కోసం రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియలో త్యాగం చేస్తున్న భూ యజమాన కుటుంబాలను ఆదుకోవడానికి నష్టపరిహారం పెంచాలి. అప్పుడే రైతులు ముందుకొస్తారు. అందుకే నష్టపరిహారానికి సంబంధించిన చట్టాన్ని సవరించాలని ఆదేశాలిచ్చాం. పది సంవత్సరాల ఈ తెలంగాణను ఒక గొప్ప అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందాం. మీ ప్రాంత అభివృద్ధి మా బాధ్యత. ఈ దేశంలో ఏ రాష్ట్రమైనా తెలంగాణను చూసి కాపీ కొట్టాల్సిందే. తెలంగాణను చూడటానికి రాష్ట్రానికి రావాల్సిందే. ఆ విధంగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళదాం. రాజన్న సిరిసిల్లా జిల్లా అభివృద్ధికి నిధులిచ్చాం. గత ప్రభుత్వ హయాంలో వేములవాడ ఆలయ అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైంది. గత పదేళ్లు చేయలేని పనులను ప్రజా ప్రభుత్వం పది నెలల్లో చేసి చూపిస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటాం. ఈ విషయంలో నవంబర్ 30 లోగా జిల్లాలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష చేస్తారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఒక బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదవశాత్తు మరణించిన గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నాం. కేవలం పది నెలల్లో రాష్ట్రంలో 50 వేల ఉద్యోగాలు ఇచ్చాం. ఈ విషయంలో చర్చకు సిద్ధంగా ఉన్నాం. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అధికారంలోకి వచ్చిన 10 నెలల్లో 50 వేల ఉద్యోగాలు ఏ రాష్ట్రంలోనూ ఇవ్వలేదు. కాళేశ్వరం నుంచి చుక్కనీరు పారకున్నా రాష్ట్రంలో 66 లక్షల ఎకరాల్లో రికార్డు స్థాయిలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండింది. ప్రతి గింజా కొనుగోలు చేయడమే కాకుండా సన్న రకానికి రూ.500 బోనస్ కూడా చెల్లిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్యాంగ్‌స్టర్లకు అడ్డాగా మారింది..!

**న్యూఢిల్లీ, జై భీమ్ న్యూస్**

ఢిల్లీ నగరం గ్యాంగ్‌స్టర్లకు అడ్డాగా మారిందని ఢిల్లీ సీఎం అతిశీ అన్నారు. ఢిల్లీ లా అండ్ ఆర్డర్‌ను చేతిలో పెట్టుకుని కేంద్రం ఏం చేస్తోందని ఆమె మండిపడ్డారు. ఇటీవల ఢిల్లీలో హత్యకు గురైన యువకుడి కుటుంబాన్ని పరామర్శించిన అతిశీ.. కేంద్ర మంత్రి అమిత్ షాపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు.ఇటీవల సుందర్‌నగరిలో ఇద్దరు యువకులు ఓ మహిళను వేధిస్తుండగా ఆమె కుటుంబీకులు, బంధువులు మందలించి పంపించారని, అది మనుసులో పెట్టుకున్న ఆ ఇద్దరు యువకులు తిరిగి కత్తులతో వచ్చి దాడికి పాల్పడ్డారని, ఆ దాడిలో 28 ఏళ్ల వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడని అతిశీ వెల్లడించారు.

ఇవాళ మృతుడి కుటుంబాన్ని కలిసిన ఆమె రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. ఢిల్లీ గ్యాంగ్‌స్టర్లకు




రాజధానిగా మారిందని, నేరస్థులు, దోపిడీదారులు, గూండాలకు భయం లేకుండా పోయిందని అన్నారు. నేరస్థులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోకపోవడంతో నేరాలు పెరుగుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా నుంచి తాను ఓ విషయం తెలుసుకోవాలని అనుకుంటున్నానని, ఢిల్లీ శాంతిభద్రతల బాధ్యత ఆయన చేతుల్లో పెట్టుకుని ఏం చేస్తున్నారని అతిశీ ప్రశ్నించారు. ఆయనకు ఎన్నికల ప్రచారం మీద ఉన్న ధ్యాస ఢిల్లీలో శాంతిభద్రతలపై లేదని విమర్శించారు.

## ఆధిపత్య ఆరాటం..

# ఉరుకులాటకు ఉబలాటం

మొదటిపేజీ తరువాయి

ప్రధాన నాయకులు ప్రతిపక్ష ప్రధాన నాయకులు అలాయి...బలాయి కాడ పండుగలు,పబ్బాల కాడ ఫంక్షన్స్ వేళల్లో ఆప్యాయతగా కలుసుకుంటూ, పలకరించుకుంటూ రాజకీయాలనేసరికి రాళ్లురువుకునే స్థాయికి దిగజారుతుండడం ప్రజలు గమనిస్తున్నారన్న సంగతిని మర్చిపోవద్దన్నారు. రాజకీయాలు వేరు ప్రజాసేవ వేరంటూ రాజకీయాల్లో ఉంటేనే ప్రజా సేవ చేయాలనే సంకల్పం ఏమీ లేదని ఏ స్థాయిలో ఉన్న ప్రజాసేవ చేసుకునే హక్కు స్వతహాగా కల్పించబడిందన్నారు. తోటి వాళ్లకు సహాయం చేయలేని రాజకీయం ఉన్నా ఒకటే లేకున్నా ఒకటేనని ఏ స్థానంలోవున్న ప్రజలకు మేలు జరగాలని ఆలోచన నేటి రాజకీయాల్లో గట్టిగా బలపడాలన్నారు. రాజకీయ రొంపులు రాసుకొని రాక్షసుల కన్నా హీనంగా తయారవుతున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు. శాశ్వత రాజకీయాలకు నిజాయితీ ఒక్కటే మార్గంగా నిలిచిపోగలదని ముఖ్య నేతలు అంతా ముందు వరుసలో నిల్చోని గమనించాలని కోరినారు. పేరు ప్రఖ్యాతల కోసం రాజకీయాలు చేయకండి అంటూ అధికారం శాశ్వతం కాదని తెలిసినప్పటికీ పదవుల కోసం పాకులాడడం పదవులు ఎప్పుడు మనతోవుండవని గమనించి మెసులుకోవాలన్నారు. కీడును తలపెట్టే వాళ్లకు మేలు చేకూర్చే వాడే ప్రజాప్రతినిధులుగా వెలుగొందగలరని పేర్కొన్నారు ఖరీదైన రాజకీయాలు ఖద్దరు చొక్కాకు బానిసత్వాలుగా మారిపోతున్న నేటి రాజకీయాల్లో రాత్రికి రాత్రే విషపూరితమైన కుట్రలు వెలుగు చూస్తూ ఉదయం మొదలుకొని రాత్రి వరకు ఉద్యమాల రూపంలో విద్వేషాలు కొనసాగుతున్నాయన్నారు. రాజకీయ విశ్వాసం రాళ్లురువుకోవడమేనానంటూ ప్రశ్నించారు. ప్రభుత్వ పరిపాలన విధానాలను ప్రశ్నించే క్రమంలో హుందాగా వ్యవహరించడం కోసం మీడియా డిబేట్లతో ఎలక్ట్రానిక్ మీడియాను ప్రింట్ మీడియాను ఉపయోగించుకొని ఎలాంటి సందేశాత్మకమైన విమర్శన అంశాలనైనా ప్రజలకు సునాయాసంగా చేరవేయవచ్చునని సూచించారు. అలాకాకుండా ధర్నాలు రాస్తారోకోలు రాళ్లురువుకోవడాలు తిట్టుకోవడం బూతు పదాలాలతో ఒకరిపై మరొకరు రెచ్చిపోవడాలు రాజకీయాల్లో సర్వసాధనమైపోయినప్పటికీ వాటికి చరమగీతం పాడినప్పుడే ప్రజలకు ప్రజాభివృద్ధికి మేలు చేకూర్చిన వారౌతారన్నారు. వ్యక్తిగత అవసరాల కోసం రాజకీయాలు చేసే రోజులు తగ్గిపోవాలన్నారు. నిజాయితీ రాజకీయాలు తలపెట్టాలంటే నిలువెత్తు మంచితనం ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ముందు ఉన్న ఏకైక లక్ష్యం తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందాలనేది మాత్రమేనని అన్ని పార్టీల నాయకులు పసిగట్టాలన్నారు. ఏది చేసిన ఆధిపత్యపోరును కొనసాగించాలనుకోవడం ప్రజా ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని గుర్తించాలన్నారు. సంపన్నులకు మాత్రమే రాజకీయాల్లో స్తానముంటున్న నేటి రోజుల్లో సామాన్యులు కూడా రాజకీయ శక్తులుగా ఎదగాలన్నారు. అన్ని రాజకీయ పార్టీల విలువలు దిగజారి పోవడానికి ప్రధాన కారణం అవసరాల కోసం ఆస్తుల రక్షణ కోసం కబ్జాల కోసం నీతిమాలిన రాజకీయాలు చేస్తూ పార్టీలు మారడం ప్రజాసేవను కొంపముంచుతున్నాయన్నారు. రాజ్యాంగంలో ఎక్కడ లేనివిధంగా పార్టీ ఫిరాయింపులు ఎన్నికలలో జరుగుతుండగా ఎన్నికల అయ్యాక కూడా ద్వితీయ శ్రేణి తృతీయ శ్రేణి నాయకులందరూ అధికార దాహం కోసం పార్టీలు మారుతుండడం రాజకీయాలను నాశనం చేయడమేనన్నారు. ప్రజల మన్ననలను పొందుకోవాళంటే ప్రజాసేవను ప్రాణంకన్నా ఎక్కువగా తరించాలన్నారు. ప్రజా విశ్వాసాన్ని కూడగట్టుకోవడం మామూలు విషయం కాదని తెలిసినప్పటికీ ఆర్భాటాల కోసం ఆరాటాల కోసం పాకులాడడం కన్నా ప్రజాసేవకు సహకరించి ప్రజలకు తోడ్పాటును అందించాలన్నారు. మేలు చేయడం కన్నా కీడును ఎక్కువగా తలపెట్టే నాయకులు చరిత్ర హీనులుగా నిలిచిపోవడం తధ్యమన్నారు. సత్యదూరమైన అంశాలను మీడియా ముందు ప్రస్తావించే నాయకులు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. నిజాయితీగా సేవ చేయాలంటే కావలసినంత ధైర్యం ఉండాలని ప్రజాసేవకు శాశ్వత శత్రుత్వం ఉండకుండా అంతరించిపోయిన తెలంగాణ విలువలని అందరూ ఒక్కటై కాపాడండన్నారు. డబ్బు సంపాదన ముఖ్యం అనుకుంటే వ్యాపారాలు చేసుకుంటే సరిపోతుంది అన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం చాలా వెనుకబడిపోయిందని దానిని తిరిగి నిర్మించుకోవడం కోసం అగపాట్లు పడుతున్న ప్రభుత్వానికి సహకరించకపోయిన పర్వాలేదు గాని ప్రజల్ని రెచ్చగొట్టే ధోరణి మానుకోవాలని సూచించారు. గత 10 ఏండ్ల కాలంలో ఏం కొలిపోయామో నేడు ఏం సాధించాలనుకుంటున్నామో ప్రభుత్వానికి క్లారిటీ ఉన్నప్పటికీ ప్రతిపక్షాలకు ఇతర నాయకులకు క్లారిటీ లేకుండా పోయిందన్నారు. ప్రజాసేవకు అడ్డుపడితే ప్రజల ప్రాణాలను పరోక్షంగా హరించివేసినట్లేనన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని, తెలంగాణ ప్రజల్ని ,తెలంగాణ సమాజాన్ని, తెలంగాణ ప్రజాస్వామ్యాన్ని, తెలంగాణ ఆస్తులను, తెలంగాణ విలువలను, తెలంగాణ పునర్నిర్మాణాన్ని, తెలంగాణ పరిరక్షణను, కాపాడుకోవడం నాలుగు కోట్ల మంది ఆకాంక్షగా భావిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగాలని సూచించారు.

# రూ. 28 లక్షలు దక్కించుకోండి..



**జై భీమ్ న్యూస్, బిజినెస్:**
మీరు తక్కువ మొత్తంలో పెట్టుబడులు చేసి మంది ఆదాయాన్ని పొందాలని చూస్తున్నారా. అందుకు ప్రభుత్వ పథకాలలో ఒకటైనలో జీవన్ తరుణ్ స్కీం అనే మంచి స్కీం ఉంది. దీనిలో మీరు మీ పిల్లల కోసం ఒక పెట్టుబడి విధానాన్ని ఎంపిక చేసుకోవచ్చు. అందుకోసం ప్రతి రోజు మీరు కనీసం రూ. 150 చెల్లించి మీ పిల్లల భద్రతకు భరోసా కల్పించుకోవచ్చు. రోజుకు రూ. 150 ఇన్వెస్ట్ చేస్తే ఏడాదికి రూ. 54000 ఆదా చేసుకోవచ్చు. ఆ క్రమంలో మీరు ఎనిమిదేళ్లు చెల్లించాలి. ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి మీ పిల్లల కనీస వయస్సు 3 నెలలు లేదా గరిష్టంగా 12 సంవత్సరాలు ఉండాలి. మీ బిడ్డకు 20 ఏళ్లు వచ్చే వరకు ప్రీమియం చెల్లించాలి. దీనికి 5 సంవత్సరాల లాక్ ఇన్ పీరియడ్ ఉంటుంది. మీ బిడ్డకు 25 సంవత్సరాలు నిండినప్పుడు, ఆమె కళాశాల ఫీజులు లేదా వివాహానికి కూడా చెల్లించడానికి వచ్చే మొత్తం డబ్బును ఉపయోగించుకోవచ్చు. బీమా చేసిన మొత్తానికి గరిష్ట పరిమితి లేదు. పిల్లల వయస్సు 12 సంవత్సరాలు అయితే, పాలసీ వ్యవధి 13 సంవత్సరాలుగా ఉంటుంది. ఈ సందర్భంలో కనీస బీమా మొత్తం రూ. 5 లక్షలు కూడా అందజేస్తారు. ఆ క్రమంలో మీరు ప్రతి ఏటా రూ. 54000 ప్రీమియం చెల్లిస్తే, మీరు మొత్తం రూ. 4,32,000 పెట్టుబడి చేస్తారు. ఆ తర్వాత మరో ఎనిమిది సంవత్సరాల లాక్ ఇన్ పీరియడ్ తర్వాత మీరు రూ. 8,44,500 పొందుతారు. ఈ నేపథ్యంలోనే మీ పిల్లల వయస్సు 18 సంవత్సరాల వరకు రోజుకు రూ. 171 పెట్టుబడి పెడితే, మీరు రూ. 1089196 పెట్టుబడి చేస్తారు. కానీ 23 ఏళ్ల తర్వాత మీకు వచ్చే మొత్తం రూ. 28,24,800 అవుతుంది. మీరు జీవన్ తరుణ్ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టడం ద్వారా మంచి ఫండ్‌ను సృష్టించుకోవచ్చు. మెచ్యూరిటీలో మీరు రూ. 28 లక్షల కంటే ఎక్కువ మొత్తం తిరిగి పొందుతారు. అన్ని వయసుల వారు, సమాజంలోని అన్ని వర్గాల సేవింగ్స్ ఉత్పత్తులను ఉపయోగించుకోవచ్చు. మీరు జీవన్ తరుణ్ స్కీంలో మీరు చేసే పెట్టుబడిని బట్టి మీకు వచ్చే మొత్తం ఆధారపడి ఉంటుంది. ప్రతి నెలలో మీరు ఎక్కువ మొత్తాన్ని తక్కువ సమయంలో పెట్టుబడులు చేసినా కూడా మంచి మొత్తాన్ని దక్కించుకోవచ్చు.

# ఇప్పుడు రూ.4300 కోట్ల సంపదకు..



**జై భీమ్ న్యూస్, బిజినెస్:**
చాలా మందికి వ్యాపారం చేయాలని కోరిక ఉంటుంది. కానీ కొంత మంది మాత్రమే ధైర్యం చేసి ముందడుగు వేస్తారు. అలాంటి వారిలో ఓ యువకుడు కూడా ఇటీవల చేరాడు. అంతటితో ఆగకుండా ఇప్పుడు వేల కోట్ల సంపదకు వారసుడిగా నిలిచాడు. ఆయనే ఆదిత్ పాలిచా సహ వ్యవస్థాపకుడు. ఆదిత్ ఈ కంపెనీని ప్రారంభించడానికి ముందు తన చదువును మధ్యలోనే వదిలేశాడు. కానీ ఇప్పుడు మాత్రం రూ. 4,300 కోట్ల నికర విలువతో 2024 హురున్ ఇండియా రిచ్ లిస్ట్‌లో రెండో అతి పిన్న వయస్కుడిగా ఘనతను సాధించాడు. అమెరికాకు వెళ్లే ముందు, ఆదిత్ పాలిచా తన 17 సంవత్సరాల వయస్సులో తన స్టార్టప్, గోపూల్‌తో తన వ్యాపార ప్రయాణాన్ని ప్రారంభించాడు. అయితే గోపూల్ ప్రత్యేకంగా ఏమీ అభివృద్ధి చెందలేదు. ఆ తర్వాత పాలిచా మరోసారి చదువు వైపు దృష్టి సారించాడు. ఆ సమయంలో ఆయన వోహ్రాతో కలిసి సుమారు 10 నెలల పాటు నడిచిన కిరానాకార్ట్‌ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నాడు. కానీ వారు కంపెనీని మూసివేయాలని నిర్ణయించుకున్నారు. ఆ తర్వాత ఇద్దరూ కలిసి కొత్త మెరుగైన బ్రాండ్ (2021లో)తో తిరిగి మార్కెట్లోకి వచ్చారు. ఇప్పుడు జెప్టో మార్కెట్ విలువ 5 బిలియన్ డాలర్లు (రూ. 4,21,92,31,25,500) ఉండటం విశేషం. పట్టణ ప్రపంచంలో నివసించే అనేక మందికి సమయాన్ని ఆదా చేయడానికి జెప్టో ఇప్పుడు ఒక అవకాశంగా మారింది. దీని ద్వారా మీ ఇంట్లో ఏ వస్తువునైనా నిమిషాల్లో ఆర్డర్ చేసుకోవచ్చు. ఈ కంపెనీని స్థాపించిన ఆదిత్ పాలిచా జెప్టో సహ వ్యవస్థాపకుడిగా ఉన్నారు. ఆదిత్ పాలిచా 2001లో ముంబైలో జన్మించారు. ఆయన కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ సంపాదించడానికి స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయానికి వెళ్లాడు. కానీ అతను తన చదువును మధ్యలోనే వదిలేసి తన సొంత పనిని ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. ఆ క్రమంలో కైవల్య వోహ్రాతో కలిసి జెప్టోను ప్రారంభించారు. కైవల్య వోహ్రా కూడా అదిత్‌తో పాటు చదువును మధ్యలోనే వదిలేశారు. జెప్టో సహ వ్యవస్థాపకుడు ఆదిత్ పాలిచా (22) ప్రస్తుతం భారతదేశపు రెండో అతి పిన్న వయస్కుడైన బిలియనీర్‌గా నిలిచాడు. అతని సహచరుడు కైవల్య వోహ్రా (21) నంబర్ వన్‌లో ఉన్నాడు. ఆదిత్ ఆస్తుల విలువ రూ. 4,300 కోట్లు. కాగా కైవల్య వోహ్రా నికర విలువ గురించి మాట్లాడితే అది రూ. 3,600 కోట్లు. ఇషా, ఆకాష్, అనంత్, అదానీల పిల్లల పేర్లు కూడా బిలియనీర్ల జాబితాలో ఉన్నాయి.

# నేడు స్టాక్ మార్కెట్లకు సెలవు.. కానీ సాయంత్రం మాత్రం..

**జై భీమ్ న్యూస్, బిజినెస్:**
నేడు (నవంబర్ 20) బుధవారం స్టాక్ మార్కెట్‌లో ఉదయం సమయంలో ట్రేడింగ్ ఉండదు. ఈరోజున ఈక్విటీ, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్ అండ్ ఓ), సెక్యూరిటీస్ లెండింగ్ అండ్ బారోయింగ్ విభాగాల్లో ఎలాంటి ట్రేడింగ్ ఉండదని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ , బీఎస్ఈలు ప్రకటించాయి. అయితే మహారాష్ట్రలో ఈరోజు అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ నేపథ్యంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో కమోడిటీ మార్కెట్ బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మూసివేయబడుతుంది. అయితే సాయంత్రం సెషన్‌లో మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో ట్రేడింగ్ కొనసాగుతుంది. ఇది సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 11:55 గంటల వరకు తెరిచే ఉంటుంది. కొన్ని వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలు రాత్రి 9 గంటల వరకు జరుగుతాయి. ఎన్నికల సంఘం మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తేదీలను అక్టోబర్ 15, 2024న ప్రకటించింది. ఈ క్రమంలో 288 స్థానాలకు ఒకే దశలో ఎన్నికలు జరుగుతుండగా, 4,136 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఓట్ల లెక్కింపు శనివారం నవంబర్ 23, 2024న జరుగుతుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్యాలెండర్ ప్రకారం నవంబర్ 20 న మహారాష్ట్ర అంతటా అన్ని బ్యాంకులు మూసివేయబడతాయి. అంతరాయం లేని ఆర్థిక లావాదేవీలను నిర్ధారించడానికిలు, యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ ప్లాట్‌ఫారమ్‌లు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని అధికారులు ప్రకటించారు. భారత స్టాక్ మార్కెట్లో వరుసగా ఏడు రోజు క్షీణత మంగళవారంతో ముగిసింది. సెన్సెక్స్ 239.37 పాయింట్ల లాభంతో 77,578.38 వద్ద, నిఫ్టీ-50 64.70 పాయింట్ల లాభంతో 23,472.75 వద్ద ముగిశాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు పెరగడం మార్కెట్‌ను బలపరిచింది. దేశీయ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు కూడా ఇండెక్స్‌కు మద్దతునిచ్చాయి. ట్రేడింగ్ సమయంలో సెన్సెక్స్ 1,100 పాయింట్లు పెరిగింది. అయితే నిఫ్టీలోని 50 కంపెనీలలో 27 కంపెనీల షేర్లు చివరి గంటలో అమ్మకాల కారణంగా లాభాలు పరిమితమయ్యాయి. కానీ ట్రేడింగ్ చివరి గంటలో రష్యా, ఉక్రెయిన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత



కారణంగా విదేశీ పెట్టుబడిదారులు భారీ అమ్మకాల కారణంగా మార్కెట్ లాభాలను కోల్పోయింది. మంగళవారం నాటి సెషన్‌లో విదేశీ ఇన్వెస్టర్లు రూ. 3411 కోట్ల విలువైన షేర్లను విక్రయించగా, దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ. 2783.89 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. అక్టోబర్ 2024 తర్వాత విదేశీ పెట్టుబడి దారుల అమ్మకాలు నవంబర్ నెలలో కొనసాగుతాయి. నవంబర్ మొదటి పక్షం రోజుల్లో విదేశీ ఇన్వెస్టర్లు రూ. 22420 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

# పుతిన్ ప్రతీకార దాడి చేయించేనా..?



**జై భీమ్ న్యూస్, బిజినెస్:**
పాశ్చాత్య దేశాలు సరఫరా చేసిన క్షిపణులను ఉపయోగించి ఉక్రెయిన్ ప్రభుత్వం రష్యాపై తొలి దాడి చేసింది. రష్యాపై లాంగర్ రేంజ్ క్షిపణులను ప్రయోగించేందుకు అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఉక్రెయిన్‌కు అనుమతి ఇచ్చారు. బైడెన్ అనుమతి ఇచ్చిన 24 గంటల్లోనే ఉక్రెయిన్ ప్రభుత్వం పాశ్చాత్య దేశాలు సరఫరా చేసిన క్షిపణులను ఉపయోగించి రష్యా సరిహద్దులపై తొలి దాడికి పాల్పడింది. దాంతో రష్యా త్వరలో ప్రతీకారం తీర్చుకోవచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఎందుకంటే రష్యాపై ఉక్రెయిన్ నాటో దళం పంపిన క్షిపణిని ప్రయోగించింది. ఇది తనపై పరోక్షంగా నాటో దాడిగా రష్యా భావిస్తే పరిస్థితి చేయి దాటిపోతుంది. అణ్వాయుధ రహిత దేశాలపై అణ్వాయుధాల ప్రయోగానికి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇవాళే ఆమోదం తెలిపారు. దాంతో ఉక్రెయిన్ సహా అణ్వాయుధరహిత దేశాలపై అణ్వాయుధాలను ప్రయోగించాలని ప్రయోగించేందుకు రష్యా సైన్యానికి అనుమతి లభించింది. దీనంతటికీ కారణం ఒక విధంగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అని చెప్పవచ్చు. జో బైడెన్ చేసిన తప్పిదం వల్ల ప్రపంచ స్థాయిలో అణుయుద్ధం వచ్చే ప్రమాదం పొంచి ఉంది. అమెరికా తీసుకున్న నిర్ణయం మనం నాటోతో ప్రత్యక్ష యుద్ధంలో ఉన్నామని తెలియజేస్తోందని పుతిన్ ఇప్పటికే తన కార్యవర్గంతో అన్నారు. ఇప్పుడు బైడెన్ నిర్ణయంతో ఉక్రెయిన్ క్షిపణి దాడికి పాల్పడటం రష్యాకు మరింత ఆగ్రహం తెప్పిస్తోంది.

# ఆ దేశ పౌరులకు వీసాలు బంద్..!




**జై భీమ్ న్యూస్, బిజినెస్ :**
యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కీలక నిర్ణయం తీసుకున్నది. పాక్ పౌరులకు వీసాలు ఇవ్వడాన్ని నిలిపివేసింది. దాంతో పాక్ పౌరులు, యూఏఈకి వెళ్లేందుకు వీసా సమస్యలను ఎదుర్కొంటున్నారు. పాకిస్థాన్ సెలబ్రిటీలు, వ్యాపారవేత్తలు సైతం యూఏఈ వీసాలు అందక ఇబ్బందులు పడుతున్నట్లుగా యూఏఈలోని పాకిస్థాన్ రాయబారి ఫైసల్ నియాజ్ తిర్మిజీ సైతం అంగీకరించారు. తమకు యూఏఈ వీసాలు రావడం లేదని పాకిస్థాన్‌లోని సామాన్యులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఈ క్రమంలో యూఏఈలోని పాకిస్థాన్ ఎంబసీ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా నుంచి ఓ వీడియోను పోస్ట్ చేసింది. పాక్ రాయబారి ఫైసల్ నియాజ్ తిర్మిజీ మాట్లాడుతూ పాకిస్థానీలకు వీసాల జారీలో సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. వీసాలు తీసుకువాలంలో రిటర్న్ టికెట్లతో పాటు హెూటల్ బుకింగ్స్, 3వేల దిర్హామ్‌లు ఉండాలి. వాస్తవానికి పాక్ పౌరులు యూఏఈకి వెళ్తూ వీసా నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. నకిలీ పత్రాలతో ప్రయాణించడంతో పాటు యూఏఈలో నేర కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లుగా ఆరోపణలున్నాయి. ఆయా అంశాల ఆధారంగా పాకిస్థాన్ పౌరులపై నిషేధం విధించాలని యూఏఈ కేబినెట్ ప్రతిపాదించింది. ఈ విషయాన్ని పాక్ రాయబార కార్యాలయం ఇస్లామాబాద్‌కి అధికారికంగా సమాచారం ఇచ్చింది. ఇందులో పాకిస్థానీ జాతీయులు రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడం.. దేశంలోని నిరసనలు చేయడం ఎమిరాటీ చట్టాలను ఉల్లంఘించడమేనని యూఏఈ అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. యూఏఈ ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ కొందరు సోషల్ మీడియా వేదికగా పాకిస్థానీలు చేసిన పెట్టిన పోస్టులు దీనికి మరింత ఆజ్యం పోశాయి. నకిలీ డిగ్రీలు, ఫేక్ గుర్తింపు కార్డులు, పాస్‌పోర్ట్‌లకు సంబంధించి కేసులు నమోదయ్యాయి. ఇతర ప్రవాస దేశీయులతో పోలిస్తే దొంగతనాలు, మోసం, భిక్షాటన, వ్యభిచారం, మాదకద్రవ్యాల సంబంధిత నేర కార్యకలాపాల్లో పాకిస్థాన్ జాతీయుల ప్రమేయం ఎక్కువగా ఉందని అధికారులు పేర్కొంటున్నారు. భద్రతతో పాటు యూఏఈ జీరో టాలెరెన్స్ విధానం ఈ సమస్యల తీవ్రతను నొక్కి చెబుతుందని.. ఆయా అంశాలపై కేబినెట్‌లో చర్చించి.. పాకిస్థానీ పౌరులకు వీసాలపై ఆంక్షలు విధించినట్లు యూఏఈ పేర్కొంది.

# డైరెక్టర్ స్పందన ఇదే..!




**జై భీమ్ న్యూస్ సినిమా :**
దర్శకుడు వంశీ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. రచయిత గాను ఆయనకు మంచి పేరున్న ది. ఆయన సినిమాలకు ఇప్పటికీ ఎంతో మంది అభిమానులు ఉన్నారు. సీనియర్ నటి భానుప్రియను సినిమా ఇండస్ట్రీకి పరిచయం చేసింది ఆయనే. ఆయన దర్శకత్వంలో భానుప్రియ సితార, అన్వేషణ, ఆలాపన తదితర సినిమాలో నటించింది. ఈ సినిమాలు ఎవర్‌గ్రీన్‌గా నిలిచిపోయాయి. తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో దర్శకుడు వంశీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అనేక అంశాలపై ప్రస్తావంచారు. కెరియర్ మొదటల్లో ఏ సినిమా చేస్తే బాగుంటుందనే విషయంలో తన సలహాలు, సూచనలను భానుప్రియ అడిగి తెలుసుకుంటుండేదని చెప్పారు. గ్లామరస్, మోడ్రన్ లుక్‌లో కనిపించే రోల్స్ తనకు రావడం లేదనే అంతృప్తికి గురయ్యేదని వంశీ గుర్తు చేసుకున్నారు. దాంతో అన్వేషణ మూవీలో మోడ్రన్‌గా కనిపించే అమ్మాయిలా చూపించానన్నారు. అప్పటి నుంచే ఆ తరహా పాత్రలు వచ్చాయని భానుప్రియ చెప్పిందని తెలిపారు. భానుప్రియ చూసి దాదాపు 35 సంవత్సరాలు అవుతుందని తెలిపారు. ఇదిలా ఉండగా.. భానుప్రియను పెళ్లి చేసుకోవాలని డైరెక్టర్ వంశీ భావించినట్లు ఆ రోజుల్లో ప్రచారం జరిగిందే. ఈ విషయంపై ఆయనను ప్రశ్నించగా.. ఆయన స్పందించలేదు. అదంతా గతమని.. చాలా ఏళ్లనాటి పాత కథ అంటూ దాటవేశారు. ఈ రోజు వరకు నాకు ఎవరూ లేరని.. తన భార్య కూడా చనిపోయిందని వాపోయారు. ఇద్దరు కూతుళ్లు ఉన్నారని.. ఒకరు హైదరాబాద్ ఒకరు, చెన్నైలో మరొకరు స్థిరపడ్డారని చెప్పారు. మొదటి నుంచి పిల్లలిద్దరికీ సినిమాలపై పెద్దగా ఆసక్తి లేదంటూ వంశీ వివరించారు.

# డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలోకి ఎంట్రీ



**జై భీమ్ న్యూస్ సినిమా :**
కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర నటిస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'యూఐ'ఉపేంద్ర కథనందిస్తూ.. డైరెక్ట్ చేస్తున్నాడు. రీష్మా నానయ్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటి పోషిస్తోంది. చాలా రోజుల తర్వాత ఈ మూవీ తెలుగు వెర్షన్‌కు సంబంధించిన ఆసక్తికర వార్తను షేర్ చేశారు మేకర్స్. యూఐ పంపిణీ హక్కులను పాపులర్ డిస్ట్రిబ్యూషన్ హౌస్ అల్లు అరవింద్ సారథ్యంలోని గీతా ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ సొంతం చేసుకుంది. ఈ తుఫాను గతంలో ఎన్నడూ లేనంత పెద్దదిగా ఉండబోతుంది.. అంటూ షేర్ చేసిన తాజా వార్తతో సినిమాపై తెలుగు ప్రేక్షకుల్లో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. మనోహరన్-శ్రీకాంత్ కేపి సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీకి కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఉపేంద్ర అశ్వంపై యుద్ధవీరుడిలా కనిపిస్తున్న లుక్‌తోపాటు మేకింగ్‌లో హిస్టరీ.. సినిమాను మరోసారి పునర్నిర్వచించేందుకు డిసెంబర్ 20న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడని మరోసారి తెలియజేశారు. ఈ చిత్రాన్ని కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన సౌండ్ ఆఫ్ యూఐ ( సినిమా ఎలాంటి థీమ్‌తో ఉండబోతుందో హింట్ ఇచ్చేస్తూ .. క్యూరియాసిటీ పెంచేస్తు ంది. ఈ మూవీని లహరి ఫిలిమ్స్, వీనస్ ఎంటర్‌టైనర్స్ సంయుక్త నిర్మాణంలో తెరకెక్కిస్తున్నారు.

# క్రేజీ టాక్ నిజమయ్యేనా..?





**జై భీమ్ న్యూస్ సినిమా :**
ఇటీవలే దేవర సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు గ్లోబల్ స్టార్ యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్. ప్రస్తుతం దేవర పార్టు 2తోపాటు కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో మూవీని కూడా లైన్‌లో పెట్టాడని తెలిసిందే. ఇప్పటికే ఈ చిత్రం గ్రాండ్‌గా పూజా కార్యక్రమాలతో లాంచ్ అయింది. దీంతోపాటు హిందీ ప్రాజెక్ట్ వార్ 2 షూటింగ్‌తో కూడా బిజీగా ఉన్నాడు. కాగా ఇప్పుడు తారక్ కొత్త సినిమాకు సంబంధించిన వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం జైలర్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్‌తో సినిమాకు రెడీ అవుతున్నాడట. టాలీవుడ్‌లో వన్ ఆఫ్ ది లీడింగ్ బ్యానర్‌గా కొనసాగుతున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కించనుందని ఇన్‌సైడ్ టాక్. ప్రస్తుతం తారక్ ప్రశాంత్ నీల్ సినిమాతోపాటు వార్ 2 ను పూర్తి చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టుల షూటింగ్ పూర్తవగానే నెల్సన్ దిలీప్ కుమార్ సినిమాపై స్పష్టత వచ్చే అవకాశాలున్నాయని ఫిలింనగర్ సర్కిల్ టాక్. ఒకవేళ ఇదే నిజమైతే తారక్‌తో చేయబోయే సినిమా సితార ఎంటర్‌టైన్‌మెంట్‌కు భారీ పాన్ ఇండియా సినిమాగా అరుదైన మైల్‌స్టోన్ అవడం ఖాయమైనట్టే.

# అల్లు అర్హపై బన్నీ ఆసక్తికర పోస్ట్

**జై భీమ్ న్యూస్ సినిమా :**
టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయనకు సోషల్ మీడియాలో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. బన్నీ సోషల్ మీడియాలో ఎంత ఫేమస్సో .. ఆయన గారాల పట్టి అల్లు అర్హ కూడా అంతే ఫేమస్. ఇక నెట్టింట తండ్రీ కూతురు చేసే అల్లరి అంతా ఇంతా కాదు. వీరిద్దరికి సంబంధించిన వీడియోలను బన్నీ భార్య అల్లు స్నేహ రెడ్డి ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా పంచుకుంటుంటారు. అవి చూసిన బన్నీ ఫ్యాన్స్ తెగ ఖుషీ అవుతుంటారు. వీడియోల్లో అర్హ తన ముద్దు ముద్దు మాటలతో నెటిజన్లను ఆకట్టుకుంటుంటుంది. తాజాగా అర్హపై ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టారు ఈ ఐకాన్ స్టార్. 'అల్లు అర్హ అంటే డాడీస్ డాటర్ అనుకుంటివా.. డాడీస్ ప్రిన్సెస్' అంటూ పుష్ప చిత్రంలోని పుష్పరాజ్ స్టైల్లో రాసుకొచ్చారు. ఈ మేరకు కుమార్తెతో ఉన్న క్యూట్ ఫొటోను పంచుకున్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. అల్లు అర్జున్ నటిస్తున్న తాజా చిత్రం పుష్ప ది రూల్. సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 05 వరల్డ్‌వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. పుష్ప-2లో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తున్నది. ఫహాద్ ఫాజిల్, రావు రమేశ్, సునీల్, అనసూయ భరద్వాజ్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా.. సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్స్‌పై నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# చైనాను ఓడించిన మహిళల జట్టు



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
భారత మహిళల హాకీ జట్టు అద్భుత ప్రదర్శనతో ఆసియా కప్ టైటిల్‌ని నెగ్గింది. ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో చైనాను 1-0తో ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. తద్వారా భారత మహిళల జట్టు మూడోసారి టైటిల్‌ను కైవసం చేసుకుంది. మూడో క్వార్టర్‌లో దీపికా భారత్ తరఫున గోల్ చేయడంతో గెలుపు వరించింది. 31వ నిమిషంలో పెనాల్టీ కార్నర్‌లో దీపిక గోల్ చేసి జట్టుకు ఆధిక్యాన్ని అందించింది. నిర్ణీత సమయానికి చైనా జట్టు గోల్ చేయకపోవడంతో ఓటమిపాలు కావాల్సి వచ్చింది. టోర్నీ దక్షిణ కొరియా మూడుసార్లు విజేతగా నిలువగా.. టీమిండియా సమం చేసింది. బిహార్ స్పోర్ట్స్ యూనివర్సిటీ స్టేడియంలో జరిగిన ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగింది. మ్యాచ్‌లో ఆద్యాంతం రాణించి.. అద్భుతమైన ప్రదర్శనతో టైటిట్‌ను కాపాడుకోగలిగింది. ఫైనల్‌లో భారత్‌కు చైనా గట్టి పోటీ ఇచ్చింది. దాంతో తొలి రెండు క్వార్ట్సలో ఇరుజట్లు గోల్స్ చేయలేకపోయాయి. అయితే, మూడో క్వార్టర్స్‌లో దీపికా గోల్ చేసి భారత్‌ను ఆధిత్యంలో వెళ్లేలా చేసింది. ఈ టోర్నీలో దీపికకు ఇది 11వ గోల్‌కావడం విశేషం. గతేడాది రాంచీలో 2016లో సింగపూర్‌లో ఈ టైటిల్‌ను గెలుచుకున్న భారత జట్టు అద్భుతంగా సమన్వయం చేస్తూ ఓపికతో చైనాను నిలువరించింది. తొలి అర్ధభాగంలో ఎలాంటి గోల్ చేయకపోయినా.. ద్వితీయార్థం తొలి నిమిషంలో దీపికా పెనాల్టీ కార్నర్‌లో గోల్ చేసి అభిమానుల్లో జోష్ నింపింది. మూడో క్వార్టర్‌లోనే భారత్‌కు ఆధిక్యాన్ని రెట్టింపు చేసే సువర్ణావకాశం లభించింది. అయితే 42వ నిమిషంలో పెనాల్టీ స్ట్రోక్‌లో దీపిక కొట్టిన షాట్‌ను చైనా గోల్‌కీపర్ కుడివైపు డైవ్ చేసి కాపాడింది. మూడో క్వార్టర్‌లో భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించినా.. గోల్‌గా మలచలేకపోయారు. అయితే, మ్యాచ్ చివరలో మరోసారి భారత క్రీడాకారులు తడబడ్డారు. జపాన్‌తో జరిగిన సెమీఫైనల్స్‌లో 16 పెనాల్టీ కార్నర్‌లో ఒక్కదాన్ని కూడా గోల్స్‌గా మలచలేకపోయిన విషయం తెలిసిందే. ఫైనల్‌లో మొదటి 30 నిమిషాల్లోనూ నాలుగు పెనాల్టీ కార్నర్ వృథా అయ్యాయి. పెనాల్టీ కార్నర్‌లో గోల్ సాధించడం భారత్‌కు బలహీనంగా మారింది.

# మూడోస్థానానికి చేరిన యువ సంచలనం

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
ఐసీసీ తాజాగా టీ20 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో వరుస సెంచరీలు సాధించిన టీమిండియా యువ స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ ఏకంగా 69 స్థానాలను మెరుగుపరుచుకొని ఏకంగా టాప్-కి చేరుకున్నాడు. తిలక్ టీ20 బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లో చోటు సంపాదించడం ఇదే తొలిసారి. ఇంగ్లండ్ ఆటగాడు లియామ్ లివింగ్‌స్టోన్‌ను వెనక్కి నెట్టి భారత స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా నెంబర్ వన్ ఆల్ రౌండర్‌గా నిలిచాడు. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో పాండ్యా బ్యాట్‌తో పాటు బాల్‌తోనూ అద్భుత ప్రదర్శన చేశాడు. నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌ను టీమిండియా 3-1 తేడాతో గెలుచుకున్నది. టీ20 ఆల్‌రౌండర్ల జాబితాలో హార్దిక్ నంబర్ వన్ ర్యాంక్‌కు చేరుకోవడం ఇది రెండోసారి. ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా ఆటగాడు మార్కస్ స్టోయినిస్ నాలుగో స్థానంలో, శ్రీలంక మాజీ కెప్టెన్ వనిందు హసరంగ ఐదో స్థానంలో నిలిచారు. దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో టీమిండియా యువ ఆటగాడు తిలక్ 280 పరుగులు సాధించాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. దాంతో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో 69 స్థానాలను మెరుగుపరుచుకొని మూడోస్థానానికి చేరుకున్నాడు. నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా ఆస్ట్రేలియా ఆటగాడు ట్రావిస్ హెడ్ కొనసాగుతుండగా.. రెండోస్థానంలో ఇంగ్లండ్ ఆటగాడు ఫిల్ సాల్ట్ ఉన్నాడు. ఇక టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఒక స్థానం దిగజారి నాలుగో స్థానానికి చేరుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో రెండు సెంచరీలు సాధించిన సంజూ శాంసన్.. టీ20 బ్యాట్స్‌మెన్ ర్యాంకుల జాబితాలో 17 స్థానాలను మెరుగుపరుచుకొని 22వ స్థానానికి చేరాడు. ట్రిస్టన్ స్టబ్స్ మూడు స్థానాలు ఎగబాకి 23వ స్థానానికి, హెన్రిచ్ క్లాసెన్ ఆరు స్థానాలు ఎగబాకి 59వ స్థానానికి చేరుకున్నారు. శ్రీలంక కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ కుశాల్ మెండిస్ టీ20 బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో 12వ ర్యాంక్‌కు చేరుకోగా, వెస్టిండీస్‌కు చెందిన షాయ్ హెూప్ 16 స్థానాలు ఎగబాకి 21వ స్థానానికి చేరుకున్నాడు. కాగా, పాకిస్థాన్‌పై హాఫ్ సెంచరీ చేయడంతో ఆస్ట్రేలియా ఆటగాడు మార్కస్ స్టోయినిస్ 10 స్థానాలు ఎగబాకి 45వ స్థానానికి చేరుకున్నాడు. భారత ఫాస్ట్ బౌలర్ అర్షదీప్ సింగ్ మూడు స్థానాలు ఎగబాకి తొమ్మిదో స్థానానికి చేరుకున్నాడు. అతని కెరీర్లో ఇదే బెస్ట్ ర్యాంకింగ్ కావడం విశేషం.




## ఫుట్‌బాల్ అభిమానులకు గుడ్‌న్యూస్..



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
ఫుట్‌బాల్ లెజెండరీ ప్లేయర్ లియోనిల్ మెస్సితో పాటు అర్జెంటీనా జట్టు వచ్చే ఏడాది కేరళలో పర్యటించనున్నారు. అక్కడ ఓ ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడనున్నారు. కేరళ క్రీడాశాఖ మంత్రి అబ్దురహ్మాన్ ఈ విషయాన్ని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఆ మ్యాచ్‌ను నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. అర్జెంటీనా జట్టు కేరళలో రెండు మ్యాచ్‌లు ఆడనున్నట్లు ఆయన తెలిపారు. కొచ్చి వేదికను ఖరారు చేశారు.అయితే అర్జెంటీనాతో తలపడే జట్టు కోసం ఇంకా అంచనా వేస్తున్నారు. ఖతార్ లేదా జపాన్‌తో అర్జెంటీనా తలపబడే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్‌తో స్పెయిన్‌లో జరిగిన చర్చలు దీనిపై నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు. ఏఎఫ్ఏకు చెందిన బృందం త్వరలో కేరళలో పర్యటించనున్నారు. ఆ మ్యాచ్‌లకు స్పాన్సర్‌గా వ్యవహరించేందుకు కేరళ వ్యాపార సంఘాలు సిద్ధంగా ఉన్నట్లు మంత్రి చెప్పారు.

## ఎంట్రీ ఇచ్చిన నలుగురు వీళ్లే..!

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
ఇండియన్ ప్రీమియర్ లీగ్ -2025కి ముందు మెగావేలం నవంబర్ 24, 25 తేదీల్లో సౌదీ అరేబియాలోని జెడ్డా వేదికగా జరుగనున్నది. యువ క్రికెటర్లతోపాటు సీనియర్ ఆటగాళ్లు వేలానికి రానున్నారు. ఐపీఎల్ యువ ఆటగాళ్లకు కీలకంగా మారనున్నది. ఐపీఎల్‌లో మంచి ప్రదర్శన కనబరిస్తే జాతీయ జట్టులో ఎంపికయ్యే అవకాశాలున్నాయి. ఇప్పటికే పలువురు ఆటగాళ్లు ఐపీఎల్‌లో రాణించి.. జాతీయ జట్టులో చోటు సాధించారు. ఈ సారి వేలం పూల్‌లో 318 మంది అన్‌క్యాప్డ్ ఇండియన్ ప్లేయర్స్, 12 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్స్ సహా మొత్తం 574 మంది ఆటగాళ్లు ఉన్నారు. షార్ట్‌లిస్ట్ చేసిన ఆటగాళ్ల జాబితాలో 366 మంది భారతీయ ఆటగాళ్లు, 208 మంది విదేశీ క్రికెటర్లు ఉన్నారు. ఈ వేలం యువ క్రికెటర్లకు కీలకం కానున్నది. 204 మంది ఆటగాళ్లను ఫ్రాంచైజీలు తీసుకోనుండగా.. ఇందులో 70 మంది విదేశీ ఆటగాళ్లకు చోటు కల్పించనున్నది. ఇప్పటి వరకు జరిగిన లీగ్ వేలం చరిత్రలో అత్యంత పిన్న వయస్కుల ఆటగాళ్ల గురించి ఓసారి తెలుసుకుందాం..!ముజీబ్ ఉర్ రెహ్మాన్ ఆఫ్ఘనిస్తాన్ మిస్టరీ స్పిన్నర్. 2048లో 16 సంవత్సరాల 296 రోజుల వయసులో ఐపీఎల్ వేలంలో అత్యంత పిన్న వయస్కుడైన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. షార్ట్‌లిస్ట్ అయిన తర్వాత అతన్ని పంజాబ్ కింగ్స్ (అప్పటి పంజాబ్ కింగ్స్ ) రూ.4 కోట్లకు తీసుకుంది. అదే సంవత్సరంలో అతను 11 మ్యాచ్‌లలో 14 వికెట్లు పడగొట్టాడు. అదే ఏడాది భారత్‌తో జరిగిన చారిత్రాత్మక తొలి టెస్టు మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఆ తర్వాత మరో మైలురాయిని సాధించాడు. తర్వాతి రెండుసీజన్లలో పంజాబ్ ఫ్రాంచైజీ అతన్ని కొనసాగించింది. కానీ, ఏడు మ్యాచ్‌లలో కేవలం మూడు వికెట్లతో నిరాశపరిచాడు. ఆ తర్వాత అతన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ తీసుకుంది. ఆడిన ఒక్క మ్యాచ్‌లో రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ సారి మరోసారి వేలంలోకి రానున్నాడు.బెంగాల్‌కు చెందిన ప్రయాస్ రే బర్మాన్ 2019 ఐపీఎల్ వేలంలోకి ఎంట్రీ ఇచ్చాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అతన్ని రూ.1.5 కోట్లకు కొనుగోలు చేసింది. 16 సంవత్సరాల 54 రోజుల వయస్సులో ఐపీఎల్‌లో కాంట్రాక్ట్ సంపాదించిన అతి పిన్న వయసుగల ఆటగాళ్లలో ఒకడు. మార్చి 31, 2019న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. ఆ సీజన్‌లో నాలుగు ఓవర్లు వేసినా వికెట్ల పడగొట్టలేకపోయాడు. బ్యాట్‌తో 19 పరుగులు చేసినా ఆ తర్వాత మ్యాచ్‌లలో అవకాశం దక్కలేదు. అతను ఆడిన ఏకైక ఐపీఎల్ మ్యాచ్ ఇదే. దురదృష్టవశాత్తు 2020 సీజన్‌కు ముందు ఆర్‌సీబీ విడుదల చేసింది. అప్పటి నుంచి ఐపీఎల్‌లో మళ్లీ కనిపించలేదు. బెంగాల్ జట్టు తరఫున ఆడినా పెద్దగా రాణించలేకపోయాడు.అల్లా గజన్‌ఫర్ ఆఫ్ఘన్ ఆటగాడు. ఐపీఎల్ 2023లో ఎంట్రీ ఇచ్చాడు. కేవలం 15 ఏళ్ల 161 రోజుల వయస్సులో ఐపీఎల్ వేలంలోకి ప్రవేశించి వార్తల్లో నిలిచాడు. అయితే, అతను అప్పట్లో అమ్ముడవలేదు. 2024లో ముజీబ్ ఉర్ రెహమాన్ స్థానంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌లో చేరగా.. అదృష్టం మారింది. ముంబయి ఇండియన్స్‌గత సీజన్‌కు ముందు అతన్ని నెట్‌బౌలర్‌గా తీసుకుంది. అయితే, వీసా కారణాలతో రాలేకపోయాడు. ఇటీవల షార్జాలో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో 26 పరుగులిచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. ఈ బౌలర్ స్పెల్‌లో బంగ్లాదేశ్ కేవలం 11 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయింది. ఇప్పటికే ఎనిమిది వన్డేల్లో ఆఫ్ఘనిస్తాన్‌కు ప్రాతినిధ్యం వహించిన గజన్‌ఫర్ ఎమర్జింగ్ ఆసియా కప్ 2024లో కూడా మంచి ప్రదర్శన కనబరిచాడు.బీహార్‌కు చెందిన వైభవ్ సూర్యవంశీ కేవలం 13 ఏళ్ల 242 రోజుల వయసులో ఐపీఎల్ వేలానికి అర్హత సాధించిన అతి పిన్న వయస్కుడిగా చరిత్ర సృష్టించాడు. అన్‌క్యాప్డ్ బ్యాట్స్‌మన్ విభాగంలో 491వ స్థానంలో ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ ఉన్నాడు. చిన్న వయస్సులోనే బ్యాట్‌తో గొప్ప ప్రదర్శన చేశాడు. జనవరి 2024లో బీహార్ తరఫున ఫస్ట్-క్లాస్ అరంగేట్రం చేసిన తర్వాత.. సెప్టెంబర్ ఇండియా ఆస్ట్రేలియా 19 యూత్ టెస్ట్ సిరీస్‌లో సూర్యవంశీ అద్భుతమైన సెంచరీతో అందరి దృష్టిని ఆకర్షించాడు. సూర్యవంశీ రాబోయే అండర్-19 ఆసియా కప్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంది. భవిష్యత్‌లో మరింత రాణిస్తే ఫ్రాంచైజీలు అతని కోసం పోటీపడే అవకాశాలున్నాయి.

# కొలెస్ట్రాల్ ఎక్కువ ఉన్నట్లే..!




**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

శరీరంలో అధికంగా కొలెస్ట్రాల్ పేరుకుపోతే గుండె జబ్బులు వస్తాయన్న సంగతి అందరికీ తెలిసిందే. శరీరంలో కొలెస్ట్రాల్ నిల్వలు ఎక్కువైతే రక్తనాళాల్లో పూడికలు ఏర్పడుతాయి. ఫలితంగా రక్త సరఫరాకు ఆటంకం కలుగుతుంది. దీంతో బీపీ పెరుగుతుంది. ఇది దీర్ఘకాలంలో ఉంటే హార్ట్ ఎటాక్ లేదా కార్డియాక్ అరెస్ట్‌కు దారి తీస్తుంది. అప్పుడు ప్రాణాలు పోతాయి. ప్రస్తుతం చాలా మంది ఈ రకంగానే ఎక్కువగా చనిపోతున్నారు. హార్ట్ ఎటాక్ లేదా కార్డియాక్ అరెస్ట్ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నా చాలా మంది మాత్రం కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడం వల్లే వాటి బారిన పడుతున్నారు. అయితే శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే శరీరం మనకు కొన్ని లక్షణాలను తెలియజేస్తుంది. ఇవి అందరిలోనూ కనిపించకపోవచ్చు. కానీ కొలెస్ట్రాల్ మరీ ఎక్కువైతే మాత్రం అందరిలోనూ ఈ లక్షణాలు కనిపిస్తాయి. వీటిని పరిశీలించి ముందుగానే జాగ్రత్త పడితే హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. శరీరంలో కొలెస్ట్రాల్ లెవల్స్ మరీ ఎక్కువగా ఉంటే కణాలకు ఆక్సిజన్ సరిగ్గా అందదు. రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ చేరి రక్త సరఫరాకు ఆటంకం ఏర్పడుతుంది. దీంతో కణాలకు రక్తం చేరదు. ఆక్సిజన్ లభించదు. ఫలితంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. దీన్నే %ష్ప్ర-వతీశీంఎశ్రీవతీశీంఱం% అని కూడా అంటారు. చిన్నపాటి వ్యాయామం లేదా శారీరక శ్రమ చేసినా, కొన్ని సార్లు ఎలాంటి శారీరక శ్రమ చేయకపోయినా కూడా కొందరికి శ్వాస తీసుకోవడం కష్టంగా ఉంటుంది. ఇలా గనుక ఎవరికైనా జరుగుతుంటే వెంటనే కొలెస్ట్రాల్ టెస్ట్ చేయించుకోవాలి. కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటేనే ఈ లక్షణం కనిపిస్తుంది. కనుక ఈ లక్షణం కనిపించిన వెంటనే అప్రమత్తం అవ్వాల్సి ఉంటుంది. లేదంటే హార్ట్ ఎటాక్ బారిన పడతారు. శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొందరికి జీర్ణ సమస్యల కారణంగా కూడా ఇలా జరుగుతుంది. అయితే నిరంతరాయంగా ఈ సమస్యలు గనక ఉంటే కొలెస్ట్రాల్ లెవల్స్ ఎక్కువగా ఉన్నాయేమోనని అనుమానించాలి. వెంటనే డాక్టర్‌ను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలి. ఇక కొలెస్ట్రాల్ లెవల్స్ ఎక్కువగా ఉంటే చేతులు, కాళ్లు చల్లగా ఉంటాయి. చేతులు, కాళ్లలో రక్త సరఫరా సరిగ్గా జరగదు. కనుక ఆయా భాగాల్లో చల్లగా ఉంటే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. శరీరంలో కొలెస్ట్రాల్ లెవల్స్ ఎక్కువగా ఉంటే పాదాల్లో అయ్యే గాయాలు లేదా పుండ్లు త్వరగా మానవు. ఆ భాగంలో రక్త సరఫరా సరిగ్గా జరగదు కనుక గాయాలు లేదా పుండ్లు మానేందుకు చాలా సమయం పడుతుంది. ఈ లక్షణం ఎవరిలో అయినా ఉన్నా కూడా దాన్ని అధిక కొలెస్ట్రాల్‌గా అనుమానించాల్సిందే. వెంటనే డాక్టర్‌ను కలిసి కొలెస్ట్రాల్ పరీక్షలు చేయించుకోవాలి. ఒకవేళ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నట్లు పరీక్షల్లో తేలితే వెంటనే డాక్టర్ సూచన మేరకు చికిత్స తీసుకోవాలి. దీంతో హార్ట్ ఎటాక్‌ను ముందుగానే అడ్డుకోవచ్చు. ప్రాణాలను కాపాడుకోవచ్చు.

# పొట్ట దగ్గరి కొవ్వు కరుగుతుంది..!

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**



అధిక బరువును, పొట్ట దగ్గరి కొవ్వును తగ్గించుకునేందుకు చాలా మంది అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తుంటారు. అందులో భాగంగానే డైట్‌ను పాటిస్తుంటారు. అలాగే వ్యాయామం కూడా చేస్తుంటారు. అయితే పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల బరువు తగ్గడం సులభతరం అవుతుంది. అలాంటి ఆహారాల్లో నువ్వులు కూడా ఒకటని చెప్పవచ్చు. నువ్వులను తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. నువ్వుల్లో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. అందువల్ల నువ్వులను తింటే ఎముకలు బలంగా మారుతాయి. దీంతోపాటు బరువు కూడా తగ్గవచ్చు. అయితే నువ్వులను రోజూ నేరుగా తినలేమని అనుకునేవారు నువ్వులతో పలు ఆహారాలను తయారు చేసి తినవచ్చు. బరువు తగ్గేందుకు నువ్వులను ఎన్ని రకాలుగా తీసుకోవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం. నువ్వులతో సహజంగానే చాలా మంది లడ్డూలను తయారు చేస్తుంటారు. అయితే ఈ లడ్డూల్లో చక్కెర లేదా బెల్లం ఉంటుంది. కానీ ఈ రెండింటికి బదులుగా విత్తనాలను తీసిన ఖర్జూరాలను తీపి కోసం ఉపయోగించవచ్చు. నువ్వులను కాస్త వేయించి వాటికి ఖర్జూరాల పేస్ట్‌ను కలిపి లడ్డూలలా తయారు చేసి రోజుకు ఒక లడ్డూను తినవచ్చు. ఇవి రుచిగా ఉండడమే కాదు, బరువును తగ్గిస్తాయి. ముఖ్యంగా పొట్ట దగ్గరి కొవ్వు కరిగిపోతుంది. మీరు రోజూ స్మూతీలను కనుక తాగుతుంటే ఆ స్మూతీల్లో నువ్వులను కలిపి తీసుకోవచ్చు. దీంతో బరువు తగ్గాలనుకునే మీ ప్రణాళిక కచ్చితంగా అమలవుతుంది. నువ్వులను ఇలా స్మూతీలలో కలిపి తీసుకుంటే ఎంతో టేస్టీగా ఉంటాయి. దీంతో పొట్ట దగ్గరి కొవ్వును కూడా సులభంగా కరిగించుకోవచ్చు. నువ్వుల స్మూతీలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మిమ్మల్ని ఎక్కువ సేపు ఉన్నా సరే ఆకలి అవకుండా చూస్తాయి. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఫలితంగా ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.మీరు రోజూ సలాడ్స్‌ను గనుక తింటుంటే సలాడ్స్‌పై కాసిన్ని నువ్వులను చల్లి తీసుకోవచ్చు. దీంతో సలాడ్ మరింత ఆరోగ్యవంతం అవుతుంది. దీంతోపాటు క్రంచీ టేస్ట్ కూడా వస్తుంది. ఇలా సలాడ్‌ను తీసుకుంటే బరువు కూడా తగ్గుతారు. అలాగే మీరు ఇంట్లోనే గ్రనోలా బార్‌ను తయారు చేసి తినవచ్చు. కొన్ని ఓట్స్, నట్స్, గుప్పెడు నువ్వులను తీసుకుని వాటికి తేనె కలిపి గ్రనోలా బార్‌ను బేక్ చేయండి. దీన్ని మీరు మీల్స్ మధ్యలో స్నాక్స్ లా తీసుకోవచ్చు. దీంతో బరువు తగ్గుతారు. ఇవే కాకుండా మీరు రోజూ తినే పలు ఇతర ఆహారాల్లోనూ నువ్వులను ఏదో ఒక విధంగా కలిపి తింటే అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. అలాగే పొట్ట దగ్గరి కొవ్వు కూడా కరుగుతుంది. దీంతోపాటు నువ్వుల్లో ఉండే పోషకాలు కూడా మనకు లభిస్తాయి.

# మందార పువ్వుల్లో ఎన్నో ఔషధ గుణాలు

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**



మన చుట్టూ ప్రకృతిలో అనేక రకాల మొక్కలు పెరుగుతుంటాయి. వాటిల్లో మందార పువ్వు మొక్క కూడా ఒకటి. ఇవి అనేక రకాలు ఉంటాయి. అయితే ఒకే రెక్క కలిగిన ఎరుపు రంగు మందార పువ్వుల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. మందార పువ్వులను ఎండబెట్టి వాటితో టీ తయారు చేసుకుని తాగవచ్చు. ఈ విధంగా రోజూ తాగడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. మందార పువ్వుల టీని తాగితే తాజాగా అనిపిస్తుంది. ఈ పువ్వుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. కనుక ఈ పువ్వులతో టీ తయారు చేసి తాగితే మనకు అనేక పోషకాలు లభించడంతోపాటు అనేక రోగాలు కూడా నయమవుతాయి. మందార పువ్వుల టీని కనీసం రోజుకు 1 కప్పు అయినా తాగితే ఎన్నో లాభాలను పొందవచ్చు.మందార పువ్వుల టీలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలోని కణాలు డ్యామేజ్ అవకుండా కాపాడుతాయి. దీంతోపాటు వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. మందార పువ్వుల టీని తాగడం వల్ల అధిక రక్తపోటు తగ్గుతుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం రోజుకు ఒక కప్పు మందార పువ్వుల టీని తాగితే సిస్టోలిక్, డయాస్టోలిక్ బీపీ తగ్గుతుంది. అందువల్ల మందార పువ్వుల టీ బీపీ రోగులకు ఎంతగానో మేలు చేస్తుందని చెప్పవచ్చు.మందార పువ్వుల టీని సేవించడం వల్ల కేవలం బీపీ తగ్గడం మాత్రమే కాదు కొలెస్ట్రాల్ లెవల్స్ కూడా తగ్గుతాయి. మన శరీరంలో రెండు రకాల కొలెస్ట్రాల్స్ ఉంటాయి. ఒకటి ఎల్‌డీఎల్. దీన్నే చెడు కొలెస్ట్రాల్ అంటారు. ఇంకొకటి హెచ్‌డీఎల్. దీన్ని మంచి కొలెస్ట్రాల్ అంటారు. మందార పువ్వుల టీని తాగితే ఎల్‌డీఎల్ తగ్గుతుంది. హెచ్‌డీఎల్ పెరుగుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పనితీరు మెరుగు పడుతుంది. గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. మందార పువ్వుల టీని తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. కనుక బరువు తగ్గాలని చూస్తున్న వారికి ఈ టీ ఎంతగానో మేలు చేస్తుంది. బరువును నియంత్రణలో ఉంచుతుంది. కాబట్టి ఈ టీని రోజూ సేవించాలి.మందార పువ్వుల టీలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి లివర్ లోని వ్యర్థాలను బయటకు పంపి డిటాక్స్ చేస్తాయి. దీంతో లివర్ పనితీరు మెరుగు పడుతుంది. తరచూ మందార పువ్వుల టీని సేవిస్తుంటే లివర్‌ను ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షించుకోవచ్చు. దీంతో శరీరంలోని వ్యర్థాలను లివర్ మరింత సమర్థవంతంగా బయటకు పంపుతుంది. మనల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. మందార పువ్వుల టీని తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మనం తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. దీంతోపాటు కడుపు ఉబ్బరం, అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది. మందార పువ్వుల టీలో లాక్సేటివ్ గుణాలు ఉంటాయి. కనుక మలబద్దకం తగ్గుతుంది. రోజూ సుఖ విరేచనం అవుతుంది. మందార పువ్వుల టీలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేసి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. వ్యాధులను రాకుండా చూస్తుంది. ఈ టీలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ లక్షణాలు అధికంగా ఉంటాయి. అందువల్ల సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనం పొందవచ్చు. మందార పువ్వుల టీని తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. షుగర్ ఉన్నవారు ఈ టీని రోజూ సేవిస్తుండడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ఇలా మందార పువ్వుల టీని సేవించడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. కనుక రోజూ ఒక కప్పు తాగడం మరిచిపోకండి.

# కనిపిస్తే విడిచిపెట్టకుండా తెచ్చుకోండి..



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

మార్కెట్‌లో మనకు అనేక రకాల పండ్లు లభిస్తుంటాయి. అయితే వాటిలో కేవలం మనం కొన్ని పండ్లను మాత్రమే తింటుంటాం. కొన్ని పండ్లను అసలు చూసీ చూడనట్లు వ్యవహరిస్తాం. కానీ అలాంటి పండ్ల గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యపోవాల్సిందే. అవును, ఎందు కంటే చాలా మంది అంతగా పట్టించుకోని ఆ పండ్లే అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయి. ఇక అలాంటి పండ్లలో పియర్ పండు కూడా ఒకటి. ఇవి గ్రీన్ లేదా పసుపు రంగులో మనకు దర్శనమిస్తుంటాయి. మార్కెట్‌లో మనకు ఇవి కనిపిస్తాయి. కానీ ధర ఎక్కువ అని చెప్పి చాలా మంది ఈ పండ్లను తినరు. కానీ ఈ పండ్లను తినడం వల్ల మనకు అనేక అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. ఈ పండ్లతో మనం అనేక లాభాలను పొందవచ్చు.పియర్స్ పండ్లలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా ఫైబర్‌తోపాటు విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే మనం అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటాం. పియర్స్ పండ్లలో రెండు రకాల ఫైబర్‌లు ఉంటాయి. సాల్యుబుల్, ఇన్‌సాల్యుబుల్ ఫైబర్‌లు రెండూ ఇందులో ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలోకి వస్తాయి. ఈ పండ్లలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది.పియర్స్ పండ్లలో అధికంగా ఉండే ఫైబర్ గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను ఈ పండ్లు తగ్గిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. రక్త సరఫరా పెరుగుతుంది. దీని వల్ల గుండె జబ్బులు, హార్ట్ ఎటాక్స్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి. పియర్స్ పండ్లలో ఉండే ప్రీ బయోటిక్ ఫైబర్ వల్ల జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో జీర్ణశక్తి పెరుగుతుంది. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతోపాటు బరువు కూడా నియంత్రణలో ఉంటుంది. పియర్స్ పండ్లలో ఉండే ఫైబర్, నీటి శాతం వల్ల ఈ పండ్లను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా ఉంటుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఫలితంగా ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. పియర్స్ పండ్లను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అధిక బరువు తగ్గుతారు. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా ఈ పండ్లలో ఉండే పాలిఫినాల్స్ కణాలు నాశనం అవకుండా చూస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా ఉంటాయి. పియర్స్ పండ్లలో సార్బిటాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది నాచురల్ లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. అందువల్ల మలబద్దకం తగ్గుతుంది. రోజూ సుఖ విరేచనం అవుతుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఇలా ఈ పండ్లతో అనేక ప్రయోజనాలు పొందవచ్చు. కనుక మీకు మార్కెట్‌లో ఈ పండ్లు కనిపిస్తే విడిచిపెట్టకుండా ఇంటికి తెచ్చుకోండి.